

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 30 అక్టోబర్ 2022 పేజీలు : 04



## అనర్హులను ఓటరుగా నమోదు చేయాలని

# డీఈవోపై ఒత్తిడి...!

- అనంతపురం జిల్లాలో ఇప్పటి వరకు ప్రైవేట్ పాఠశాలల నుంచి 471 దరఖాస్తులు
- ఆ టీచర్లకు సంబంధించిన పాఠశాల రికార్డులు పరిశీలనకు టీంలు ఏర్పాటు
- రికార్డులు పరిశీలనకు సహకరించని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు
- ఇప్పటి వరకు పరిశీలన చేసిన 174 దరఖాస్తులలో 42 దరఖాస్తులకే అర్హత

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

అర్హతలేని ప్రైవేట్ టీచర్లకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనర్హులను ఓటరుగా నమోదు చేయాలని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రజా ప్రతినిధులతో జిల్లా విద్యాశాఖ అధికారిపై తీవ్ర ఒత్తిడి చేస్తున్నాయి. ప్రైవేట్ టీచర్ల దరఖాస్తులకు సంబంధించిన పాఠశాల రికార్డులను పరిశీలన చేయడానికి టీంలు ఏర్పాటు చేయగా...ఆ టీంలకు ఆయా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు రికార్డులు ఇవ్వకుండా సహకరించడం లేదని టీం సభ్యులు వాపోతున్నారు.





అనంతపురం జిల్లాలోని 31 మండలాల్లోని 129 ప్రైవేట్ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న 471 మంది టీచర్లు త్వరలో జరిగే పశ్చిమ రాయలసీమ ( అనంతపురం, కడప, కర్నూల్) ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరుగా నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆ దరఖాస్తుదారులకు నిబంధనల ప్రకారంగా ఓటరుగా నమోదు కావడానికి అర్హత ఉందా? లేదా? అన్నది దరఖాస్తులను పరిశీలన చేసి తనకు రిపోర్టు ఇవ్వాలని ఉన్నతాధికారులు డీఈవోకు ఉత్తర్వులు జారీ చేశారు. ఓటరుగా నమోదు కావడానికి దరఖాస్తు చేసుకున్న ప్రైవేట్ టీచర్లు ఆయా ఉన్నత పాఠశాలల్లో ఖచ్చితంగా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బోధిస్తుండాలని, గత ఆరేళ్లలో మూడు సంవత్సరాలుగా ఖచ్చితంగా పనిచేసి ఉండాలని, ఆ టీచర్లకు గత మూడేళ్ల పాటు ఆ పాఠశాల యాజమాన్యం చెల్లిస్తున్న శ్యాలరీ అక్యుడెన్స్, మూడేళ్ల అటెండెన్స్ ఉండాలన్నది ప్రభుత్వ నిబంధన వుంది. పిఎఫ్ లేని దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకోవాలా? లేదా? అన్నది రెవెన్యూ అధికారులతో స్పష్టత తీసుకోనున్నారు. ఓటరుగా నమోదు కావడానికి వచ్చిన దరఖాస్తులు నిబంధనల ప్రకారంగా ఉన్నాయా? లేదా? అని సంబంధిత రికార్డులు పరిశీలిన చేయడానికి జిల్లా విద్యాశాఖ అధికారి కె.శామ్యూల్ డీవైఈవోలు, ఎంఈవోలతో కూడిన 20 టీంలను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ టీంలకు ఆ దరఖాస్తులను అందజేసి ఆయా ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళి ఓటరుగా నమోదు కావడం కోసం దరఖాస్తు చేసుకున్న ఆ టీచర్‌కు అర్హత ఉందో లేదోనని సంబంధిత పాఠశాల రికార్డులను పరిశీలన చేసి తనకు సోమవారం సాయంత్రం లోగా రిపోర్టు అందజేయాలని డీఈవో టీం సభ్యులను ఆదేశించడం జరిగింది. డీఈవో ఆదేశాల మేరకు ఆ టీం సభ్యులు వారి వారికి కేటాయించిన ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళి ఆయా టీచర్ల దరఖాస్తులకు సంబంధించిన రికార్డులను డీవైఈవో-ఎంఈవో ఆఫీసులకు తీసుకురావాలని కోరగా...స్పందించడం లేదని సమాచారం. శనివారం సాయంత్రం వరకు 174 దరఖాస్తులను పరిశీలన చేయగా అందులో 42 మంది మాత్రమే ఓటరుగా నమోదుకు అర్హత సాధించినట్లు సమాచారం. మిగిలిన దరఖాస్తులను పరిశీలన చేయడానికి ఆయా ప్రైవేట్ పాఠశాలలు సహకరించడం లేదని టీం సభ్యులు డీఈవో దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిసింది. ఓటరుగా నమోదు కావడం కోసం దరఖాస్తు చేసుకున్న ఎక్కువ మంది దరఖాస్తుదారులకు ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారంగా అర్హత లేకపోవడంతో వారందరి దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఆయా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ప్రైవేట్ టీచర్లకు ఓటరుగా నమోదు చేయాలని డీఈవోపై ప్రజా ప్రతినిధులతో తీవ్రంగా ఒత్తిడి చేయిస్తున్నట్లు విద్యాశాఖలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఇదంతా వారి వారి అభ్యర్థులను ఎమ్మెల్సీగా గెలిపించుకోవడానికి ఆ విధంగా డీఈవోపై ఒత్తిడి చేయిస్తున్నట్లు ఉపాధ్యాయ సంఘాలు చర్చించుకుంటున్నాయి. ఓటరుగా నమోదు కావడానికి నవంబర్ 7వ తేదీ వరకు గడువు వుంది. దీంతో ప్రైవేట్ నుంచి దరఖాస్తుల సంఖ్య పెరిగే అవకాశం వుంది. అన్ని దరఖాస్తులను కూడా డీఈవో ఇదే తరహాలోనే ఒత్తిళ్లకు తలొగ్గకుండా మిగతా దరఖాస్తులు, ఇక నుంచి వచ్చే దరఖాస్తులను పరిశీలించి ఎంత మందికి ఓటరుగా నమోదకు అర్హత వుందో, ఎంత మందికి అర్హత లేదో అన్న తేల్చాలని పలు ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి..

### దరఖాస్తులను పరిశీలిస్తున్నాము :డీఈవో కె.శామ్యూల్



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదు కోసం ప్రైవేట్ టీచర్లు నుంచి వచ్చిన దరఖాస్తులు నిబంధనల ప్రకారంగా ఉన్నాయా? లేదా? అన్నది టీంలతో పరిశీలన చేస్తున్నాము. అందులో అర్హత ఉన్న వారికి మాత్రమే ఓటరుగా నమోదు చేస్తాం. ఓటురుగా నమోదు కావడానికి నవంబర్ 7వ తేదీ వరకు గడువు వుంది. ఈ విషయంలో ఆఖరి వరకు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గమన్నారు.

## ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఓటు నమోదులో

# లోపించిన పారదర్శకత

- అక్రమాలను అరికట్టాలని ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి రూపాయి డాక్టర్ ఫిర్యాదు
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలిసిన ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి డాక్టర్ చామల వెంకట అనిల్‌ప్రసాద్‌రెడ్డి



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ చామల వెంకట అనిల్‌ప్రసాద్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

వారంతా ఉపాధ్యాయులే, సామాజిక, రాజకీయ అంశాలపై పూర్తి అవగాహన కలిగిన వారే, విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో వారిది కీలకపాత్ర. అటు ప్రభుత్వ, ఇటు ప్రైవేటు ఉన్నత పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు, ఇతర పట్టభద్రులు ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటును వినియోగించుకోవాల్సిన బాధ్యత వారిపై వుంది. ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో సరైన వ్యక్తికి పట్టం కట్టేందుకు వారంతా సంసిద్ధం అవుతున్న పరిస్థితి. అందులో భాగంగా ఓటు నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని వేగవంతం చేసుకుంటుకున్నారు. అర్హులైన ఎందరో అక్రమాల మూలంగా ఓటరుగా నమోదుకు దూరమవుతున్నారు. దీంతో అర్హులైన ఎందరో ప్రైవేటు ఉన్నత పాఠశాలల్లోని ఉపాధ్యాయులు వారి ఓటును వినియోగించుకునేందుకు అనర్హులుగా పేర్కొంటూ కొందరు అధికారుల తీరు వారి పాలిట శాపంగా మారుతోంది. రాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల ఓటు హక్కు నమోదులో ప్రస్తుతం జరుగుతున్న ఓటరు నమోదు ప్రక్రియకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేసిన నియమ నిబంధనలు, ఎదురవుతున్న సమస్యలు వాటి వల్ల ఓటుకు దూరం కావాల్సిన పరిస్థితి ఎందరో ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు ఏర్పడుతోందన్న భావనతోనే కొన్ని సడలింపులతో కూడిన ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఓటరు నమోదు ప్రక్రియకు పారదర్శకతతో కూడిన అవకాశాన్ని కల్పించడంతో పాటు అందులో జరిగే అక్రమాలను అరికట్టాలని తాడిపత్రి పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన రూపాయి డాక్టర్ చామల అనిల్‌వెంకటప్రసాద్‌రెడ్డి (రాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి) విజయవాడలోని ప్రధాన రాష్ట్ర ఎన్నికల అధికారిని కలిసి వినతిపత్రం అందచేసి పై విధంగా మాట్లాడుతూ సమస్యను వివరించారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఓటరు నమోదు ప్రక్రియలో ఎదురవుతున్న అవాంతరాలు తదితర వాటిపై ఆయన వార్త దినపత్రిక ప్రతినిధితో మాట్లాడారు. రాష్ట్రంలో జరగబోవు ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు, పట్టభద్రులు వారి ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం వుంది. అందుకోసం ఇప్పటికే చాలా మంది ఓటు నమోదు ప్రక్రియను వేగవంతం చేసుకుంటున్న పరిస్థితి. అలాగే ప్రైవేటు ఉన్నత పాఠశాలలో గత మూడేళ్ళ నుండి పనిచేస్తున్న పనిచేసిన ఉపాధ్యాయులు ఇందుకు అర్హులు. అయితే ఓటరు జాబితాలో పేర్లను నమోదుచేసేందుకు కొన్ని నిబంధనలు ఉన్నాయి. ఇందులో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి ధృవీకరించి సంతకం చేసిన పక్షంలోనే సంబంధిత ప్రైవేటు ఉన్నత పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటు హక్కను వినియోగించుకునే అవకాశం లభిస్తుంది. నిబంధనల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి అన్ని రికార్డులను పరిశీలించిన పిదప మాత్రమే సంబంధిత ఉపాధ్యాయులు ఓటు హక్కుకు అర్హులని తెలుతూ సంతకం చేసిన పిదప మాత్రమే ఆ వ్యక్తికి ఓటు హక్కు లభిస్తుంది. అయితే ఈ తతంగంతోనే ఎందరో ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు వారి ఓటు నమోదుకు అవాంతరాలు ఏర్పడుతున్న పరిస్థితి వుందన్నారు. తీవ్ర వ్యయప్రయాసలు పడడంతో పాటు సమయాన్ని వృధా చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆయన తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ప్రస్తుతం ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి జరుగుతున్న ఓటరు నమోదు ప్రక్రియలో ఎన్నో అక్రమాలు చోటు చేసుకుంటున్నందున పారదర్శకంగా ఓటు నమోదు చేసుకునేందుకు కొన్ని సవరణలతో కూడిన అవకాశాన్ని కల్పించాలని చీఫ్ రాష్ట్ర ప్రధాన ఎలక్ట్రోరల్ అధికారి ముఖేష్‌కుమార్‌మీనా ఐఎస్‌ను మూడు రోజుల క్రితం విజయవాడలో కలిసి వినతిపత్రాన్ని అందచేయడం జరిగిందని ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి డాక్టర్ చామల వెంకటఅనిల్‌ప్రసాద్‌రెడ్డి తెలిపారు. విజయవాడలో ఎన్నికల కమీషన్‌ను కలిసిన డాక్టర్ అనిల్‌వెంకటప్రసాద్‌రెడ్డి (రూపాయి డాక్టర్) ఎన్‌రోల్‌మెంట్‌లో అక్రమాలను అరికట్టి అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించాలని విన్నవించారు. అర్హత లేకున్నా వేల మంది ప్రైవేటు టీచర్లు నకిలీ ఓట్లు ఎక్కించే ప్రయత్నంలో డిఇఒలను అనవసరమైన ఒత్తిడికి గురిచేస్తున్నారని ఇలాంటి అప్రజాస్వామిక పనులు నిలిపి నకిలీ ఓట్లు నమోదు కాకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# సాగు చేసిన ప్రతి ఎకరా ఈ క్రాప్ నమోదు

- ఈనెల 31 లోపు సాగుదారుల జాబితా ప్రదర్శన - జిల్లాలో12.54 లక్షల ఎకరాలకు పైగా ఈ క్రాప్ నమోదు
- 12,15,047 ఎకరాలకు ఈ కేవైసి పూర్తి - రైతులు నిర్ధారించుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ సూచన



పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ

**అనంతపురం అక్టోబర్ 29 ప్రభాతవార్త**

రైతన్నలకు అండగా వారిని ఆదుకునే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సాగు చేసిన ప్రతి ఎకరాను ఈ క్రాప్ లో నమోదు చేయించి పాదర్శకతకు పెద్ద పీట వేస్తూ. ఆర్బీకేల్లో జాబితాను ప్రదర్శించడం జరుగుతోంది. ఈ మేరకు శనివారం ఈ క్రాప్ నమోదు అంశంపై జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ ఒక ప్రకటనను జారీ చేశారు. రైతు భరోసా , సిఎం కిసాన్, ఉచిత పంటల భీమా, సున్నా వడ్డీ పంట రుణాలు, కరువు ప్రకృతి విపత్తులకు సంబంధించిన సమయాల్లో పంట నష్ట పరిహారం మంజూరు తదితర ప్రయోజనాలను రైతులకు అందించేందుకు ఈ క్రాప్ డేటా తప్పనిసరని ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల జిల్లాలో ఈ క్రాప్ నమోదు ఈకేవైసి లను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అనంతపురం జిల్లాలో 2022 ఖరీప్ లో3,35, 400 మంది రైతులకు చెందిన 12,15, 047 ఎకరాలకు అనగా 97 శాతం ఈకేవైసి పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈకేవైసి పొందేటప్పుడు సాగుదారుడకి తాను సాగు చేసిన పంట ఇతర సాగు వివరాలు చూపించి, రైతు రైతు నిర్ధారించిన తరువాత బయోమెట్రిక్ లేదా ఓటిపి ద్వారా ఈ కేవైసి విరాలను రైతుతో పాటు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్, విలేజ్ రెవిన్యూ అధికారులతో సాగుదారుల పేరు వివరాలు, ఆధార్ సరైనదా లేదా అని పరిశీలించి యాప్‌లో బయోమెట్రిక్ ధృవీకరణ చేయడం జరుగుతుందన్నారు.

**పర్యవేక్షణ అధికారి తనిఖీ**

పంట నమోదు వివరాలను పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు, తహశీల్దార్ లు జిల్లా వ్యవసాయ అధికారి సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారి ఉద్యాన అధికారుల లాగిన్‌లకు కూడా పంపి తనిఖీ చేయించడం జరుగుతోందన్నారు. ఈనెల 28 నుంచి 31 లోపు ఈకేవైసి నమోదు చేసిన సాగుదారుల జాబితాలను అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శిస్తున్నారని.. రైతులు ఏమైనా అభ్యంతరాలు ఉంటే రైతు భరోసా కేంద్రాల్లో తెలియజేవచ్చుననీ కలెక్టర్ సూచించారు. నవంబర్ రెండవ తేదీ అన్ని రైతు భరోసా కేంద్రాల్లో సాగుదారుల తుది జాబితాను ప్రదర్శించడం జరుగుతుందని కలెక్టర్ నాగలక్ష్మీ తెలియజేశారు.

# అనంతపురంలో కొవ్వొత్తుల ర్యాలీ

- డిఐజి, ఎస్పీల నేతృత్వంలో స్మారక చిహ్నం వద్ద నివాళులు



నివాళులు అర్పిస్తున్న డిఐజి ఎం.రవిప్రకాష్



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది. అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్, జిల్లాఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి నేతృత్వంలో స్థానిక వై జంక్షన్ నుంచి సప్తగిరి, రాజీవ్సర్కిల్‌ల మీదుగా ర్యాలీ సాగింది. పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ సప్తగిరి సర్కిల్‌లోని స్మారక చిహ్నం వద్దనివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోనగర పాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, అదనపు ఎస్పీలు జె.రామ్మోహనరావు, నాగేంద్రుడు, ఏఆర్ అదనపు ఎస్పీ హనుమంతు, డిఎస్పీలు ఆర్మ శ్రీనివాసులు, ప్రసాదరెడ్డి, పలువురు సిఐలు రవిశంకర్‌రెడ్డి, శివరాముడు, కత్తి శ్రీనివాసులు, జాకీర్‌హుస్సేన్, మురళీధర్‌రెడ్డి, అస్రార్‌బాషా, విశ్వనాథచౌదరి, వెంకటేష్‌నాయక్, పలువురు ఎస్సైలు, ఆర్‌ఎస్‌ఐలు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, సరోజ, విద్యార్థులు, పురప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ వ్యవస్థతోనే గ్రామ స్వరాజ్యం సాధ్యం



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి ఉషాశ్రీ చరణ్

**కళ్యాణదుర్గం, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

రాష్ట్రంలో సచివాలయ వ్యయస్థతోనే గ్రామ స్వరాజ్యం సాధ్యం అని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి ఉషాశ్రీ చరణ్ పేర్కొన్నారు. శనివారం కళ్యాణదుర్గం మండల పరిధిలోని భట్టువానిపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను చేపట్టిప్రతి గడపకు తిరిగి వారి సమస్యలను విన్నారు. అనంతరం మాట్లాడుతూ.. మన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కష్టపడుతున్నారని అన్నారు. దేశం మొత్తం ఏపినే ఆదర్శంగా తీసుకునేలా పథకాలు ప్రవశ పెట్టారని కొనియాడారు. అనంతరం వైసీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటికి వెళ్లి వివరిస్తూ పథకాల అమలుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలోఎంపిపిలు, జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం సీఎం జగనన్నతోనే సాధ్యం



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాపు

**గుమ్మఘట్ట, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

రాబోయే ఎన్నికల్లో వైసీపీని ఆదరించి మళ్లీ ముఖ్యమంత్రిని జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలను కోరారు. మండల పరిధిలోని కలుగోడు పంచాయితీ రంగచేడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి శనివారం చేపట్టారు. సంక్షేమ పథకాల రథసారధి సీఎం జగనన్నతోనే ప్రజా సంక్షేమం, ప్రజా శ్రేయస్సు, రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమని ప్రతి గడపకు చాటి చెబుతూ గత మూడేళ్లలో రాష్ట్రప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల లబ్దికి సంబంధించి బ్రౌచర్లను గడపగడపకు ఆయన అందజేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి అందుతున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాభిష్టం మేరకు ప్రజా పాలన కొనసాగించే దేశంలోనే సీఎం జగనన్న మంచి ముఖ్యమంత్రిగా పేరు పొందారన్నారు. ఇలాంటి సీఎం మరో 30 ఏళ్లపాటు రాష్ట్రాన్ని పాటించాలన్నారు. ఆయనపాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉంటారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మహేష్, ఎంపిపి భవాని, రూరల్ సిఐ యుగంధర్, ఎస్సై సునీత, డిప్యూటీ తహశీల్దారు నరేష్‌కుమార్, వైసీపీ నాయకులు క్లాస్ వన్ కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్తి, ఆర్‌టి.కాంతరెడ్డి, సర్పంచు కవితమ్మ, ఎంపిటిసి మారెక్క, మాజీ జడ్పిటిసి వన్నప్ప, డీలర్ల సంఘం ఉపాధ్యక్షులు కలుగోడు గోవిందప్ప, గోనభావి సర్పంచు రాజేష్, మాజీ సర్పంచు చిత్ర శేఖరప్ప, సచివాలయ సిబ్బంది వాలెంటీర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా కాలువకు వెంటనే నీటిని విడుదల చేయండి

- జలవనరుల శాఖ కార్యదర్శికు ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ లేఖ
- నీటిని విడుదల చేయని పక్షంలో ధర్నా చేస్తామని స్పష్టీకరణ



**ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

హంద్రీనీవా కాలువకు తక్షణమే నీటిని విడుదల చేయాలని కోరుతూ ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ శనివారం రాష్ట్ర జలవనరులశాఖ కార్యదర్శికు లేఖ రాశారు. హంద్రీనీవా కాలువలో నీటిని పంపింగ్ చేయు పంపుహౌస్‌లో నిర్వహణ బాధ్యతను మెగా కంపెనీవారు నిర్వహిస్తున్నారని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత మూడు సంవత్సరాలుగా మెగా కంపెనీ వారికి నిర్వహణ కోసం ఒక్క రూపాయి కూడా బిల్లు చెల్లించలేదన్నారు. దీంతో మెగా కంపెనీవారు పంపింగ్ స్టేషన్లలో నీటిని పంపిణీ చేయడం ఆపివేశారని కావున తక్షణమే బకాయిలు చెల్లించి హంద్రీనీవా కాలువలలో నీటి ప్రవాహం జరిగేలా చేసి రైతులను ఆదుకోవాలన్నారు. హంద్రీనీవా కాలువకు తక్షణమే నీటిని విడుదలకు చర్యలు చేపట్టకపోతే మీ కార్యాలయం ముందు ధర్నా చేయడానికి సిద్ధమవ్వాల్సి వస్తుందని జలనరులశాఖ కార్యదర్శికు రాసిన లేఖలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు.

# నిర్మించి నాలుగేళ్లు..ఖాళీగా ఎన్నాళ్లు..!



నిరుపయోగంగా బస్టాండులోని దుకాణ సముదాయం

**యాడికి, ప్రభాతవార్త**

స్థానిక బస్టాండు ప్రాంతంలోని పంచాయతీ వాణిజ్య సముదాయం నాలుగేళ్లుగా నిరుపయోగంగా మారింది. ఆదాయానికి గండి పడుతున్నా అధికారులు వాటిని అద్దెకివ్వడంపై ఆసక్తి చూపకపోవడం, కోర్టు సమస్యను గాలికి వదిలేయడం సర్వత్రా విమర్శలకు దారి తీస్తోంది. గత ప్రభుత్వంలో ఓ స్వచ్ఛంద సంస్థ ఈ దుకాణ సముదాయాన్ని నిర్మించి పంచాయతీకి స్వాధీనం చేసింది. తరువాత దుకాణాల అద్దె ఖరారుకు వేలం వేసే సందర్భంలో ఓ వ్యక్తి రిజర్వేషన్ ప్రాతిపదికన తనకు కూడా ఒక గదిని కేటాయించాలని కోర్టును ఆశ్రయించడంతో వాటి నిర్వహణ ఆగిపోయింది. అప్పటి నుంచి పంచాయతీ అధికారులు గాని, పాలకులు గాని ఈ వాణిజ్య సముదాయ వినియోగంపై దృష్టి సారించకపోవడం, కోర్టు సమస్య పరిష్కారానికి చొరవ చూపకపోవడంతో ఓ ఖరీదైన దిష్టిబొమ్మగా మిగిలిపోయింది. ఈ దుకాణాల ముంగిట తోపుడు బండ్లు పెట్టుకొని వ్యాపారాలు చేసుకుంటున్నా వాటిని వినియోగంలోకి తేవడానికి ఎవరూ ఆసక్తి చూపడం లేదు. ప్రతి నెలా పంచాయతీకి రావాల్సిన అద్దెలు అందకపోవడంతో నిర్వహణ ఖర్చులు కూడా లేక దుమ్ముపట్టి పోతోంది. వెంటనే పంచాయతీ అధికారులు గాని, పాలకులు గాని చొరవ తీసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# చంద్రబాబుతో జెసి అస్మిత్‌రెడ్డి భేటి



**అనంతపురం, అక్టోబర్ 29 ప్రభాతవార్త బ్యూరో**

ఉండవల్లిలో శనివారం టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు స్వగృహంలో టిడిపి నేత, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, భవిష్యత్తు కార్యచరణ గురించి చర్చించినట్లు తెలిసింది. వారి మధ్య జరిగిన చర్చల వివరాలు తెలియాల్సి ఉంది.

← చంద్రబాబునాయుడుతో మాట్లాడుతున్న జెసి అస్మిత్‌రెడ్డి


స్వాగతం - సుస్వాగతం



:తేది: 30-10-2022

వాల్మీకి సేవా సమితి, హలుకూరు

02ATP27_02ATP27.qxd 29-10-2022 PM 10:08 Page 1



# రాయదుర్గం రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఆర్ఎం




రైల్వే స్టేషన్‌ను తనిఖీ నిర్వహిస్తున్న డిఆర్ఎం

**రాయదుర్గంటౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** రాయదుర్గం పట్టణ రైల్వే స్టేషన్ ను హుబ్లీ డివిజన్ డిఆర్ఎం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే యాక్షన్ కమిటీ నాయకులు బిజెపి నాయకులు పట్టణంలోని ప్రముఖులు కలిసి ఎక్స్‌ప్రెస్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఎక్స్ ప్రెస్ రైల్లు ఆపాలని, రాయదుర్గం నుంచి బళ్లారికి ఎక్కువ మంది ప్రయాణికులు వెళ్తారని ఇంటర్‌సిటి రైలును ఏర్పాటు చేయాలని అలాగే త్వరగా ప్లాట్ ఫారం నిర్మాణపు పనులు పూర్తి చేయించాలని హైవే రోడ్డులో బ్రిడ్జి కింద నీటి నిలువను పోవుటకు మార్గం ఏర్పాటు చేయించాలని డిఆర్ఎంను కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కరిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి సినియర్ నాయకులు వద్దే అంబాజిరావు, రైల్వే యాక్షన్ కమిటీ నాయకులు జయంతి సురేస్, కేకేటి వెంకటేసులు, హులికుంట మూర్తి, పాల్గొన్నారు.

# జడ్‌పిటీసి ప్రభావతి తల్లి రత్నమ్మ అనారోగ్యంతో మృతి



పరామర్శిస్తున్న వైసీపి నాయకులు

**బ్రహ్మసముద్రం అక్టోబర్ 29 ప్రభాత వార్త :** జడ్‌పిటీసి ప్రభావతి తల్లి రత్నమ్మ అనారోగ్యంతో శనివారం తెల్లవారు జామున మృతి చెందారు. రత్నమ్మ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో భాధపడుతూ శనివారం తెల్లవారుజామున మృతిచెందారు విషయం తెలుసుకొన్న వైసీపి నాయకులు ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి, కన్వినర్ బసవరాజు, సర్పంచ్ పూజ, రైతుసంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, వీరశైవ లింగాయత్ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి, పాలబండ్ల చంద్రశేకర్, జిన్నా మల్లికార్జున తదితరులు రత్నమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు.

# 20 ద్విచక్ర వాహనాల వేలం

**బ్రహ్మసముద్రం అక్టోబర్ 29 ప్రభాతవార్త, :** మండలంలో మధ్యం, గుట్కా వంటి నిషేదిత వస్తువులను తరలిస్తూ పట్టుబడిన 20 ద్విచక్ర వాహనాలను అదివారం స్పెషల్‌ఎన్‌ఫోర్స్ మెంట్ అనంతపురంవారి అధ్వర్యంలో మధ్యహ్నం 3 గంటలకు వేలం నిర్వహిస్తున్నట్టు యస్ఐ పరశురాముడు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనాల్సినవారు 3000 దరావత్తు రుసుము చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు.

# ముస్లిం కబరస్తాన్‌కు హద్దులు చూపండి



అర్జీ ఇస్తున్న ముస్లిం సోదరులు

**బొమ్మనహాల్ అక్టోబర్ 29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గోనేహాళ్ గ్రామంలోగల ముస్లిం సోదరులు శనివారం తహశీల్దారు శ్రీనివాసులుకు కబరస్తాన్ హద్దులు చూపాలని రాతపూర్వకమైన అర్జీ ఇచ్చిట్లు డా.ఖాదర్‌బాషా తెలిపారు. అనంతరం డా.ఖాదర్‌బాషా మాట్లాడుతూ.. గతంలో స్మశానం కోసం స్థలం చూపించారని, ఆ స్థలానికి సర్వే చేసి హద్దులు గుర్తించాలని విజ్ఞాప్తి చేశారు. వారి విజ్ఞప్తి మేరకు తహశీల్దారు శ్రీనివాసులు, సచివాలయ సర్వేయర్ గ్రామ విఆర్ఓ సుజాతకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ముస్లిం సోదరులు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చినస్థలంలో స్మశాన వాటిక వినియోగిస్తున్నామని, పూర్తి స్థలం హద్దులు చూపిస్తే కాంపౌండ్‌గోడ, వరుఖాఖానా ఏర్పాటు చేసుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థలం గుర్తించి మాకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రజాక్‌భాయ్, మహబూబ్, గౌస్‌బాషా, వలీబాషా, ఖాదర్‌బాషా, హుస్సేన్, ఖాజాపీరా, సర్మాసాబ్, ముజిమ్మిల్ తదితరులు పాల్గొన్నారు.

# తేదేపా కార్యకర్తలకు కుటుంబానికి ఆర్థిక సహాయం

**కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని బ్రహ్మసముద్రం మండలం పిల్లలపల్లి గ్రామం తేదేపా కార్యకర్త వద్దే నారాయణ తల్లి దుర్గమ్మ, తేదేపా కార్యకర్త వద్దే ఆంజినేయులు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కటుంబ సభ్యులను పరామర్శిస్తూ, చంద్రన్న స్పూర్తితో ఉమన్న ఆర్థిక సాయంగా 5వేలు చొప్పున రెండు కుటుంబాలకు 10వేలు అందజేసి తేదేపాఅన్నివిధాలుగా ఎల్లవేళలా అండగాఉంటుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు, బ్రహ్మసముద్రం మండలకన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, పార్లమెంట్ కార్యదర్శి తలారి సత్తి, మాజీ సర్పంచు ఆంజినేయులు, హనుమంతరాయుడు, ఎర్రిస్వామి, లక్ష్మిపతి, గోవిందప్ప, వెంకటన్న, వెంకటేషులు, రాము, రమేష్, గోవిందప్ప, వద్దే మచెంద్ర హనుమప్ప, రామచంద్ర, భీమన్న జనార్ధన్, ఐటిడిపి మున్సిపాలిటీ కోఆర్డినేటర్ అనిల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులంతా తప్పక ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలోనమోదు చేయించండి

- ఉమామహేశ్వరనాయుడు



ఓటరు నమోదుపై మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తమ ఓటు తప్పకుండా నమోదు చేయించుకుని తెలుగు దేశం పార్టీకి సహకరించాలని, కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు కోరారు. పట్టణంలోని జ్ఞాన భారతి, గోల్డెన్ బెల్స్, వివేకానంద విద్యా సంస్థలలో పనిచేస్తున్న పట్టభద్రులను కలిసి తేదేపా నేతలు వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీకు సహకరించాలని కోరారు. తమతోపాటుమిగిలిన స్నేహితులతో కూడా ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటర్ల జాబితాలో నమోదు చేయించుకోమని తెలిపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై చర్చించారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తప్పకుండా తెదేపా బలపరుస్తున్న అభ్యర్థిని గెలిపించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ దొడగట్ట నారాయణ, పట్టణ అధ్యక్షులు మురళీ, జిల్లా కార్దయర్శి తలారి సత్యప్ప, గొల్ల ఎంపిటిసి ఒబయ్య, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి విరుపాక్షి, బిక్కి గోవిందు, రాజశేఖర్, హనుమంతురాయుడు, ఇమ్రాన్, మల్లయ్య, రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

**కనగానపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోనేటి నాయుని పాళ్యం గ్రామంలో శనివారం కర్ణాటక మద్యం అమ్ముతున్న అదే గ్రామానికి చెందిన ఎట్టి నాగేంద్రను ఎస్ఐ ఆంజినేయులు సిబ్బందితో వెళ్లి అతన్ని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 90 ఎంఎల్ ఓల్డ్ అడ్మిరల్ బ్రాంది 80 పాకెట్లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ మహ్మద్ ఆరిఫ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు, టిడిపి పార్టీ సభ్యత్వ నమోదులో భాగా చేయిస్తున్నారు



సమావేశంలో మాట్లాడుతున్న ఉమా మహేశ్వరనాయుడు

**కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 29 ప్రభాత వార్త :** నియోజకవర్గ టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడును మరార్యద పూర్వకంగాక లిసిన తెలుగు ప్రొఫెసర్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నయీమ్ ఆయన సహచరుడు పేరంశా ్యంసుందర్‌రెడ్డి, కళ్యాణదుర్గం పట్టణంలోని ఉమామహేశ్వర నాయుడు క్యాంపు కార్యాలయంలో శనివారంరోజుమర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు, టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా చేస్తున్నారని ఈ సందర్భంగా ఉమా మహేశ్వరనాయుడును వారు కొనియాడారు. ఇదే స్పూర్తి ప్రతి ఒక్కరిలోనూ రావాలని వారు కోరారు. అదే విధంగా తెలుగు ప్రొఫెషనల్ వింగ్ యొక్క విధి విధానాలపై వారు ఉమామహేశ్వరనాయుడుకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదిమూలం మంజు, ఐటిడిపి జిల్లాప్రధాన కార్యదర్శి పర్వతనేని మధు, ఇమ్రాన్, మణికంఠ, రాఘవేంద్ర, లోకేష్, తిప్పేస్వామి, రాము తదితరులు పాల్గొన్నారు.

# సర్వేంద్రియానం నయనం ప్రధానం



విద్యార్థులకు కంటి పరీక్షలు

**డి.హిరేహాళ్ అక్టోబరు 29 ప్రభాతవార్త :** కంటి వెలుగుతో ప్రకృతిని ఆస్వాదిస్తూ ఎన్నో ఆనందాలు, అనుభూతులను పొందవచ్చని సోమలాపురం సర్పంచు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. శనివారం డి.హిరేహాళ్ మండలం సోమలాపురంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో సర్పంచు ఆధ్వర్యంలో వార్డన్ శ్రీనివాసులు సమక్షంలో కంటి వైద్యులు బాలభాస్కర్ విద్యార్థులకు వైఎస్ఆర్ కంటి వెలుగు పథకం ద్దారా కంటి పరీక్షలు నిర్వహించారు. వసతి గృహంలో 52 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా ఇద్దరికి దృష్టిలోపం ఉన్నట్లు కంటి వైద్యులు నిర్ధారించారు. ఆ విద్యార్థులకు అవసరమైన కంటి అద్దాలను సర్పంచు చేతుల మీదుగా ఉచితంగా అందించడమైనది. ఈ సందర్భ:గా ఆయన మాట్లాడుతూ మానవుడి శరీరంలో అవయవాల్లో ప్రధానమైనది కళ్ళు అని వాటిని ఎంతో జాగ్రత్త కాపాడు కోవాలని ఎప్పటికప్పుడు బాగా శుబ్రం చేసుకోవాలన్నారు. అందేకే పెద్దలు సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్నారని కంటి దృష్టలోపం రాకుండ పౌష్టకాహారం తీసుకోవాల్సిన అసరం ఉందని వసతి గృహం విద్యార్థులకు విలువైన పోషకాలతో కూడిన ఆహారం అందించాలని సర్పంచు వార్డన్‌కు సూచించారు.

# వైసీపీది పేరుకు మాత్రమే రైతు ప్రభుత్వం- సిపిఐ బృందం




రైతులతో మాట్లాడుతున్న సిపిఐ బృందం

**కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** మున్సిపాలిటీ దొడగట్ట గ్రామంలో రైతు ఈరమాసప్ప టమాట పంటను రైతుతో కలిసి సిపిఐ రైతు విభాగం నేతలు పరిశీలించారు. అధికార యంత్రాంగం గడపగడపను పక్కన బెట్టి రైతు సంక్షేమాన్ని చూడాలని అధిక వర్షాలతో దెబ్బతిన్న పంట పొలలను ఎమ్మెల్యేలు మంత్రులు పరిశీలించి ఉంటే ఆ రైతు ఆవేదన తెలిసేందన్నారు. ఈ నెల 31న కలెక్టరేట్ ముట్టడికి రైతులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతు ప్రభుత్వం వ్యవసాయాన్ని పండగ చేస్తున్నామని చెప్పుకుంటున్న వైసీపీ, రైతాంగాన్ని నట్టేట ముంచిన దగా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టమోటా రైతు ఈరన్న, సిపిఐ కార్యదర్శి గోపాల్, జిల్లా రైతు విభాగం నాయకులు మల్లికార్జున పాల్గొన్నారు.

# 161వ రోజులుగా నిర్విరామంగా టీడీపీ యువనేత మారుతి చౌదరి ఆధ్వర్యంలో అన్నదానం

**కళ్యాణదుర్గం, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** ఆకలిగొన్న వాడికి కడుపు నిండా అన్నం పెట్టడమే లక్ష్యంగా మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంత రాయచౌదరి తనయుడు మారుతిచౌదరి ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ద్వారా నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టేందుకు ముందుకొచ్చారు. ఇందులో భాగంగానే పట్టణంలోని స్థానిక ఆర్డిటి ఆసుపత్రి ఆవరణంలో ఆకలిగొన్న వారికి కడుపు నిండా అన్నం పెట్టేందుకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పుట్టినరోజును వేదికగా చేసుకుని ప్రారంభించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పుట్టిన రోజు పట్టణంలోని తేదేపా కార్యాలయం ముందు అన్నా క్యాంటీన్-2 ప్రారంభించారు. దాదాపు ఇప్పటి వరకు 161వ రోజు నిర్విరామంగా ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ కొనసాగుతుంది. కళ్యాణదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా ఎంతో మంది నిరుపేదలు వివిధ వ్యక్తిగత పనుల నిమిత్తం వచ్చి ఉపవాసం వెళ్లేవారు. అయితే అన్న క్యాంటీన్ ద్వారా ఎంతో మంది నిరుపేదలు అన్నా క్యాంటీన్ ద్వారా భోజనం చేస్తుండటం గమనార్హం. ఎంతో మందికి కడుపు నింపుతున్న ఉన్నం కుటుంబం సేవలపై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


# పట్టభద్రుల పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉంటా.. టీపి. రామన్న



టీపి. రామన్న

**కళ్యాణదుర్గం, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** పట్టభద్రుల పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిరుద్యోగుల ఐక్య వేదిక అధ్యక్షులు కళ్యాణదుర్గం ప్రాంతానికి చెందిన దళిత యువకుడు నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న తగ్గుపర్తి రామన్న ఎన్నికల బరిలో ఉంటున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల పట్టభద్రులారా ఒక్క ఛాన్స్ ఇవ్వండి.. నా జీవితం నిరుద్యోగుల సమస్యలు, ఉద్యోగుల సమస్యలపై పోరాడుతూనే ఉంటా..పార్టీ అబ్యర్థులకు ఓట్లు వేస్తే.. అధినేతల బందిలో ఉండాల్సి వస్తుందని, నా లాంటి స్వతంత్ర్య అభ్యర్థికి ఓటు వేస్తే దైర్యంగా పోరాడగలుగుతాను అన్నారు.

# పవువులకు ఎల్ఎస్‌డి టీకాలు




పశువులకు టీకాలు వేస్తున్న డాక్టర్ బి.ప్రసాద్

**శెట్టూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా 7467 తెల్ల పశువులు (క్యాటిల్) ఉండగా ఇప్పటి వరకు 5678 పశువులకు ఎల్ఎస్‌డి టీకాలు వేయడం జరిగిందని పశువైద్యాధికారి డా.బి.ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ.. ఈ టీకా వేయు కార్యక్రమం వచ్చే నెల అనగా నవంబర్ 2వ వారం వరకు మిగిలిన పశువులకు అన్నింటికీ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. మండలంలో జబ్బుపడిన 57 పశువులకు వైద్యం చేయడం జరిగింది. పశువులకు ఎల్ఎస్‌డి వ్యాధి లక్షణాలు ఉన్నట్లైతే రైతులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి సకాలంలో వైద్యం చేసుకోవాల్సి ఉందన్నారు. ఆలస్యమైనచో మరణం సంభవిస్తుందని, రైతులు ప్రక్క రాష్ట్రాల నుంచి పశువులను కొనుగోలు చేయరాదని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎహెచ్ఎస్ గోవిందప్ప, సాయికుమార్, మంజుల, ఎరిస్వామి, రంగస్వామి, జిఎంఎస్‌లు ఎర్రిస్వామి, వినయ్‌కుమార్, రమేష్, చంద్రమోన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# నకిలీ పట్టాలు రద్దు చేయండి

**బొమ్మనహాల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సింగేపల్లి రెవెన్యూ పరిధిలోగల సర్వే నెంబర్ 143డిలో 22 ఎకరాలు భూమి కలదు. గతంలో కొంత మంది విఆర్ఓలు ఆన్‌లైన్‌లో నమోదు చేయకుండా నఖలీ సాగు పట్టాలు మంజూరు చేశారని, వాటిపై సర్వే నిర్వహించి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ కోసం 5 ఎకరాలు భూమిని మంజూరు చేయాలని గ్రామస్తులు తహశీల్దారు శ్రీనివాసులుకు రాతపూర్వకమైన అర్జీని ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు తహశీల్దారు శ్రీనివాసులు ఆర్ఐ బాలకృష్ణకు, విఆర్ఓ సుజాతకు విచారణ నిమిత్తమై ఆదేశించినట్లు వారు తెలిపారు.

# ఆధారాలు ఉంటే పోలీసులకు ఇవ్వండి

-బంద్‌కు అనుమతి లేదు -ఇన్‌చార్జ్ డిఎస్‌పి



మీడియాతో మాట్లాడుతున్న డిఎస్‌పి రమాకాంత్

**హిందూపురం, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** వైకాపా నేత చౌళూరు రామకృష్ణారెడ్డి హత్య కేసులో కొంత మందిని తప్పించారంటూ కొందరు వ్యాఖ్యలు చేయడంపై ఇన్‌చార్జ్ డిఎస్‌పి రమాకాంత్ స్పందిస్తూ హత్య కేసులో ఇంకా ఎవరి ప్రమేయం వుంటే దానికి సంబంధించి ఆధారాలను పోలీసులకు లేదా న్యాయస్థానానికి అందచేయాలని వాటిపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. అలా కాకుండా దర్యాప్తును తప్పుదారి పట్టించే విధంగా కొందరు వ్యాఖ్యలు చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథిగృహంలో కొందరు నాయకులు శనివారం సమావేశమై చౌళూరు రామకృష్ణారెడ్డి హత్య కేసులో మరి కొంతమందిని చేర్చాలనే డిమాండ్‌తో సోమవారం హిందూపురంలో బంద్ నిర్వహిస్తామని ప్రకటన చేశారు. దీనిపై డిఎస్‌పి స్పందిస్తూ బంద్‌కు ఎలాంటి అనుమతులు లేవని డిఎస్‌పి మీడియా ముఖంగా తెలిపారు.

# గర్భవతులకు పౌష్టికాహారం



గర్భవతులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న వేణుగోపాలరావు

**పరిగి, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** దివ్య ఎడ్యుకేషన్ చారిటబుల ట్రస్ట్ అధినేత వేణుగోపాలరావు శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వా సుపత్రిలో గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందచేశారు. వైద్యపరీక్షలకు వచ్చిన గర్భవతులకు పౌష్టికాహారం కిట్లను అందచేశారు.

# రోడ్డుకు మరమ్మతులు చేపట్టండి



రోడ్డుపై బైటాయించి నిరసన తెలుపుతున్న ప్రజలు

**హిందూపురం టౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** హిందూపురం మున్సిపాలిటీ మోతుకపల్లిలో గుంతలమయమైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని శనివారం స్థానిక ప్రజలు ప్రధాన రహదారిపై బైటాయించి నిరసన తెలిపారు. వైకాపా ప్రభుత్వం వచ్చి మూడేళ్లు గడిచినా రహదారిలో గుంతలు పూడ్చడం తప్పా శాశ్వత పరిష్కారం చూపలేదని రోడ్లు గుంతలమయంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు నిరసనకు దిగారు. ఒకటవ పట్టణ సిఐ ఇస్మాయిల్ ఆర్అండ్‌బి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామి ఇవ్వడంతో వారు నిరసన విరమించారు.

# అన్నదాన సత్రానికి విరాళం



విరాళం అందచేస్తున్న దృశ్యం

**లేపాక్షి, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన లేపాక్షి దుర్గ, వీరభద్రస్వామి దేవాలయం వద్ద నిర్మిస్తున్న అన్నదాన సత్రానికి హిందూపురంకు చెందిన స్వర్గీయ లక్ష్మీకాంతమ్మ, చెన్నప్ప దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు వైసిపి నాయకులు రమణ 25,116 రూపాయల చెక్కును మండల కన్వీనర్ నారాయణస్వామి, వైస్ ఎంపిపి అంజన్‌రెడ్డిల చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులు రామాంజినేయులుకు అందచేశారు.

# తోపుదుర్తిమహిళా సహకార డెయిరీని త్వరలో ప్రారంభిస్తాం



మాట్లాడుతున్న తోపుదుర్తి నయనతారెడ్డి

**కనగానపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** త్వరలో తోపుదుర్తి మహిళా సహకార డెయిరీ ప్రారంభిస్తామని తోపుదుర్తి మహిళా సహకార డెయిరీ చైర్మన్ తోపుదుర్తి నయనతారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని వెలుగు కార్యాలయంలో డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డెయిరీ చైర్మన్ నయనతారెడ్డి మాట్లాడుతూ.. మహిళలు డెయిరీ ద్వారా ఆర్థికాభివృద్ధి సాధిస్తారని డ్వాక్రా మహిళలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మహిళలు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు పివి రమణ, మండల కన్వీనర్ మామిళ్లపల్లి అమర్‌నాథ్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు వలగొండ భాస్కర్, జడ్పిటిసి మారుతి ప్రసాద్, ఎంపిపి భాగ్యమ , ఎంపిటిసి కృష్ణరెడ్డి, ఏపిఎం హేమలత, వెలుగు ఏసి రామేశ్వరరెడ్డి, వెలుగు సిసిలు ఆనిమేటర్లు, డ్వాక్రా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి-సిఐ చిన్నగౌస్



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సిఐ చిన్నగౌస్

**కనగానపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త** ప్రజల ప్రాణాలను కాపాడేందుకు పోలీసులు వారి ప్రాణాలు పణంగా పెట్టి అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని రామగిరి సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌చిన్నగౌస్ అన్నారు. మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో శనివారం పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు సమాజంలో పోలీసుల పాత్ర అనే అంశంపై వక్తృత్వపు పోటీలునిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు సిఐ చిన్నగౌస్ అందించారు. ఈకార్యక్రమంలోఎస్సై ఆంజినేయులు, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు ఆంజినేయులు, ఆదర్శ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ పేరు మార్పుతో జగన్ రెడ్డి ప్రభుత్వ పతనం ఆరంభం

-అక్రమ మద్యం, ఇసుక,మట్టి, సిమెంట్ వ్యాపారాలతో వేలకోట్ల దోపిడి -మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



నిరాహార దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**కొత్తచెరువు, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

దివంగత మాజీ ముఖ్యమంత్రి, పెదబడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారకరామారావు పేరున ఉన్న మెడికల్ యూనివర్శిటీకి తన తండ్రి పేరు పెట్టుకోవాలన్న దురాలోచన కలిగినప్పుడే జగన్ రెడ్డి ప్రభుత్వానికి పతనం ఆరంభమైందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన కొత్తచెరువులోని నాలుగురోడ్ల కూడలి నందు హెల్త్‌యూనివర్శిటీకి ఉన్న ఎన్‌టిఆర్‌పేరును తొలగించడం పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ఒక రోజు నిరాహార దీక్ష కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు కొనసాగిన ఈ నిరాహార దీక్ష కార్యక్రమానికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఏదైనా అభివృద్ధి చేసి వాటికి వారి తండ్రి పేరు పెట్టుకుంటే ఎవరికీ ఏ అభ్యంతరం ఉండదని, అయితే యూనివర్శిటీకి ఉన్న మహానేత ఎన్‌టిఆర్ పేరు తొలగించి మరీ తన తండ్రి పేరు పెట్టుకోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో ఉన్న మద్యంషాపులకు, బార్ అండ్ రెస్టారెంట్లకు వారి పేర్లు పెట్టుకుంటే ఎవరికీ ఎటువంటి అభ్యంతరం లేదని ఎద్దేవా చేశారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి,మైనారిటీ వర్గాలకు రాజకీయచైతన్యం కల్పించిన ఘనత ఒక్క ఎన్‌టిఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఇసుక, మట్టి, సిమెంట్, అక్రమ మద్యం, ఇలా ప్రతి దానిలో వేలకోట్లు దోచుకుంటున్నారని ఆరోపించారు. 25కి 25 ఎంపిసీట్లు ఇవ్వండి కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాదిస్తామని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి నేడు కనీసం పోలవరం పూర్తీ చేయలేకపోయారని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మేస్తున్నా నోరుమెదపలేక పోతున్నాడని ఎద్దేవా చేశారు. తన అక్రమ కేసుల నుండి బయట పడేందుకు ప్రజల ఆస్తులను తాకట్టు పెడుతున్నాడని, జగన్ రెడ్డి అనుచర వర్గముందుగానే విశాఖలో 10వేల ఎకరాలు కొనుగోలు చేసి రాజదానిని అమరావతి నుండి విశాఖకు మార్చేందుకు కుట్రచేస్తున్నట్లు ఆరోపించారు. రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి,మైనారిటీ వర్గాలపై, ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెడుతున్న ఘనత ఈ ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. వ్యవసాయ బావులకు మోటార్లు బిగించి రైతుల పాలిట శాపంగా మార్చుతున్నారన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తరచూ నియోజకవర్గంలోని 193 చెరువులకు నీళ్ళు అందిస్తున్నామని ఏదో ఘనకార్యం తానే చేసినట్లు డబ్బాకొట్టుకుంటున్నారని, అయితే నియోజకవర్గంలో మొత్తం 195 చెరువులు ఉన్నాయని, వాటికి నీరు అందించేందుకు గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా తాను అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళి డిపిఆర్ తీసుకురావడం జరిగిందని, అప్పట్లో బుక్కపట్నం పర్యటనకు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీరు అందిస్తామని ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బుక్కపట్నం, కొత్తచెరువు పుట్టపర్తికి చెందిన చెరువు క్రింద ముంపునకు గురైన రైతులు పూర్తీగా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలు పరిష్కారమై, దరలు అదుపులోకి రావాలంటే రానున్న ఎన్నికల్లో పుట్టపర్తి నియోజకవర్గంలోని మీ పల్లె రఘునాథ్ రెడ్డిని శాసన సభ స్థానానికి, రాష్ట్రంలో తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును గెలిపించుకొని ముఖ్యమంత్రి చేసుకోవాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సాలక్కగారి శ్రీనివాసులు, కన్వీనర్ రామకృష్ణ, వలిపి శ్రీనివాసులు, శివప్రసాద్, నాగేంద్రప్రసాద్, మహిళా మండల కన్వీనర్ మాధవి రాధమ్మ, గంగమ్మ, రాజు, శివ, శ్రీనివాస చౌదరి, రవీంద్ర, బండ్లపల్లి కిష్టప్ప, శ్రీనివాసులు, ఆంబులెన్స్ రమేష్, బైరాపురం సర్పంచ్ రవికుమార్, మాణిక్యం బాబా, సామకోటి ఆదినారాయణ, సుబ్రమణ్యం, హుసేన్ పీరా, రమేష్, మాజీ ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరవరుల త్యాగాలకు జోహార్లు

-ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్

-కొవ్వొత్తులర్యాలీ,సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన



పోలీసు అమరవీరులను స్మరిస్తూ శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్, ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్ దృశ్యాలు



**పుట్టపర్తి, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

పోలీసు జవాన్ అమర వీరుల త్యాగాలకు జిల్లా ఎస్‌పి రాహుల్ దేవ్ సింగ్, ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్‌లు జోహారులు అర్పించారు. శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని శనివారం సాయంత్రం హనుమాన్ సర్కిల్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ప్రజలు శాంతియుతంగా ఉండడానికి కారణం పోలీసులని, అమర జవాన్లే కారణమన్నారు. ఈసందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పితో పాటు అడిషనల్ ఎస్‌పి కె.వి.రామకృష్ణప్రసాద్, డిఎంహెచ్ఓ, డిఎఆర్ఎఆర్ అడ్మిన్ ఆర్ఐ టైటాస్, హోంగార్డు ఆర్ఐ శ్రీశైలం రెడ్డి, ఎంటిఓ నారాయణ, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ చంద్రశేఖర్, ఆర్ఎస్ఐ వెంకటేశ్వర రావు, ఇతర ఎఆర్‌సిబ్బంది, పోలీస్ సిబ్బంది, బ్యాండ్‌బాయ్స్, స్పెషల్ పార్టీ పోలీసులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



03ATP29_03ATP29.qxd 29-10-2022 PM 10:09 Page 1



## ఆర్ఎఫ్ నిధులు ఖర్చు చేయండి

- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త



నాడు-నేడు పనుల కోసం విడుదల చేసిన ఆర్ఎఫ్ నిధులను మరో రెండు వారాల్లోగా వంద శాతం ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇంకా రూ.20 కోట్ల వరకు ఆర్ఎఫ్ నిధులు ఖర్చు చేయాల్సి ఉందన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నాడు-నేడు పనులపై జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌లు సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నిధుల వినియోగంలో ఒక ప్రాజెక్టు పూర్తయ్యేంత వరకు మరో ప్రాజెక్టు జోలికి వెళ్లకూడదు అనే ధోరణి అధికారుల్లో కనిపిస్తోందన్నారు. సమాంతరంగా అన్ని ప్రాజెక్టులు ఏక కాలంలో చేపట్టాలని స్పష్టం చేశారు. 140 ప్రాజెక్టులకు సంబంధించి ఆర్ఎఫ్ నిధుల విషయమై అంచనాలు పంపలేదని, సోమవారం సాయంత్రం నాటికి అంచనా వివరాలు అప్ లోడ్ చేయాలన్నారు. నిధుల వినియోగానాఇకి సంబంధించిన బిల్లులను ఆన్‌లైన్ ఆఫ్‌లోడ్ చేయడంలో ఆలస్యం తగదన్నారు. నిర్మాణ పనులకు సంబంధించి స్టేజ్ ఆఫ్ డేషన్ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదుచేయడంలో నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్‌కుమార్, పంచాయితీ రాజ్ ఎస్ఈ భాగ్యరాజ్, డీఈఓ శామ్యూల్, సమగ్ర శిక్ష ఏపిసి తిలక్ విద్యాసాగర్, ఈఈ శివకుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్‌బాషా, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఎంఈఓలు, మండల స్థాయి ఇంజినీర్లు పాల్గొన్నారు.

## పోలీసు వ్యవస్థపై అవగాహన సదస్సు

అనంతపురం క్రైం, అక్టోబర్ 29 ప్రభాతవార్త

అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో పోలీస్ వ్యవస్థపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఉప ప్రిన్సిపాల్ ఆశావాది శశాంక్ మౌళి మాట్లాడుతూ.. ప్రస్తుతం సమాజం భయాందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా, సంతోషంగాఉన్నదంటే అందుకు పోలీస్ వ్యవస్తే ముఖ్యకారణం. విధి నిర్వహణలో వారు రేయనక, పగలనక, ఎండనక, వాననక, పండుగ పబ్బానికి కూడా నోచుకోకుండా వ్యక్తిగత జీవితాన్ని కూడా త్యాగం చేసి, తమ ప్రాణాలను పణంగా పెట్టి నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారు. కావున వారిని మనందరం గౌరవించాలి అని తెలియజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పోలీసు కంట్రోల్ రూం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.దేవానంద్ మాట్లాడుతూ.. పోలీస్ వ్యవస్థ ఎలా పనిచేస్తుంది, పోలీస్ వ్యవస్థలో ఉన్నటువంటి సేవలు గురించి వివరించారు. అంతేకాకుండా పోలీస్ వ్యవస్థలో ఉన్న సెక్షన్స్, శిక్షలు, ఎల్‌హెచ్ ఎంఎస్, దిశ చట్టం, ఫ్రెండ్లీ పోలీసింగ్ గురించి తెలియజేశారు. విద్యార్థులు పలు రకాల ప్రశ్నలు వేసి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు ఆర్.శ్రీరాములు, మల్లిఖార్జున, గురుమోహన్, రాజన్న, అశోక్, జర్నలిజం అధ్యాపకులు అక్కులప్ప, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అధ్యాపకులు రాజేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణులపై విజిలెన్స్ దాడులు తగదు



నిరసన వ్యక్తం చేస్తున్న నాయీ బ్రాహ్మణులు

ఆత్మకూరు అక్టోబర్ 29 ప్రభాతవార్త

నాయీ బ్రాహ్మణులపై తిరుపతిలో విజిలెన్స్ అధికారులు అక్రమంగా దాడులు చేయడం దుర్మార్గమని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ టిడిపి సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు ఆత్మకూరు ఆనంద్ ఖండించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ తిరుమలలో కళ్యాణ కట్ట వద్ద తమ సయస్యలు పరిష్కారించాలని నిరసన తెలుపుతూ అక్కడి నాయీ బ్రాహ్మణులు రెండు రోజులుగా తలనీలాలు తీయడం మానుకున్నారు. దీనిని సాకుగా తీసుకొని విజిలెన్స్ అధికారులు సాయి బ్రాహ్మణులను కులంపేరుతో దూషించి, దాడులు చేశారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కులం పేరుతో దూషించడం తగదని, దాడులు చేసిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో మండల నాయీ బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## పుస్తక నిక్షిప్త కేంద్రంను పరిశీలించిన గ్రంథాలయాధికారి

ఆత్మకూరు అక్టోబర్ 29 ప్రభాతవార్త




బిడిసి కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో గల పుస్తక నిక్షిప్త కేంద్రం (బిడిసి) ను శనివారం ఆత్మకూరు గ్రంథాలయ అధికారిని నళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె బిడిసి కేంద్రాంలోని రిజిష్టను, కేంద్రానికి వచ్చే వార, దిన పత్రికలను పరిశీలించారు. గ్రామ ప్రజలు బిడిసి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవడంపై సంతృప్తిని వ్యక్తంచేశారు. పోటీ పరీక్ష అవసరమయే పుస్తకాలు గ్రంథాలయంలో ఉన్నాయని, వాటిని విద్యావంతులు సద్వినియోగ ం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిడిసి నిర్వహురాలు చంద్రకళ, మాజీ సింగిల్‌విండో డైరెక్టర్ లక్ష్మినారాయణరెడ్డి, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

నార్పల రూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త



దుప్పట్లు అందచేసిన దృశ్యం

శింగనమల ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఎస్‌టి హాస్టల్‌లోని 55 మంది విద్యార్థులకు శనివారం జిసి బాబు ఆధ్వర్యంలో దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం శీతాకాలం కావడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ విషయాన్ని బండారు శ్రావణిశ్రీ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి పేద విద్యార్థుల పట్ల అండగా నిలిచి వెంటనే దుప్పట్లు పంపిణీ చేయాలన్నారు. దీంతో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చామలూరు మాజీ సర్పంచు శివ, తెలుగుదేశం పార్టీ ముఖ్యకార్యకర్తలు లక్ష్మినారాయణ, టిఎన్ఎస్ఎఫ్ బొందలేడు రాజేంద్ర, లోకేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు.. వేమన సాహితీ సభ

అనంతపురం, అక్టోబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

నెలనెలా వేమనవాణి కార్యక్రమంలో భాగంగా నేడు ఆదివారం సాయంత్రం 6 గంటలకు అంతర్జాల వేదిక వేమన ఉపన్యాసం-పద్యగానం కార్యక్రమం జయప్రదం చేయాలని వేమన ఫౌండేషన్ అధ్యక్షులు కాడా రామకృష్ణారెడ్డి, కార్యదర్శి డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డిలు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర లయోలా కళాశాల చరిత్ర అధ్యాపకులు డా.మొవ్వాశ్రీనివాసరెడ్డి, వేమన పద్యాలలో చారిత్రక అంశాలుపై ఉపన్యాసం చేస్తారు. బోడెల ఆదినారాయణరెడ్డి, గుత్తి, డా.పాలూరు బ్రాహ్మనందరెడ్డి, తిరుపతి వారు పద్యగానం చేస్తారని తెలిపారు. కార్యక్రమ వివరాల కోసం 9963917187 సంప్రదించాలని ఫౌండేషన్ బృంద సభ్యులు వెంకటరమణ, యర్రగుంట్ల కృష్ణరెడ్డి, జలీల్, లోకన్న, జానకీ పేర్కొన్నారు.

## సాంబశివారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి

శింగనమల, అక్టోబర్ 29 ప్రభాతవార్త



సాంబశివారెడ్డికి పూల బొకేను అందిస్తున్న ఎంపిపి యోగేశ్వరి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యా సలహాదారుగా క్యాబినెట్ హోదాలో నియమితులై మొదటి సారి జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డిని జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో శింగనమల ఎంపిపి యోగేశ్వరి, వైసీపీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి రామచంద్ర, బోయ లక్ష్మినారాయణ, రాజు, రామాంజినేయులు, ఓబులేసు, పాండు, పుల్లన్న, ప్రసాద్, వీరనారాప్ప, కురువ లక్ష్మినారాయణ, రాజు కలిసి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పెళ్లికానుక అందించిన జొన్నలగడ్డ నిర్మలాదేవి

శింగనమల, అక్టోబర్ 29 ప్రభాతవార్త



పెళ్లి కూతురు అశ్వినితో జొన్నలగడ్డ నిర్మలాదేవి

ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాతృమూర్తి జొన్నలగడ్డ నిర్మలాదేవి శనివారం మండల పరిధిలోని ఉల్లికల్లు గ్రామానికి చెందిన నాగభూషణం, లక్ష్మిదేవి కుమార్తె అశ్విని వివాహానికి కావాల్సిన పెళ్లికానుక, నిత్యవసర సరుకులు దాదాపు 40 రకాల వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి



పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

శింగనమల, అక్టోబర్ 29 ప్రభాతవార్త

అధిక వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 25వేలు నష్ట పరిహారం అందించాలని సిపిఐ రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదిన జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజినేయులు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ.. భారీ వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతు దేశానికి వెన్నముఖ వంటి వాడని, వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలన్నారు. కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు, సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి మధుయాదవ్, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, నారప్ప, నేసే మధు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాన్ని అమలు చేయాలి

పామిడి, అక్టోబర్ 29 ప్రభాతవార్త



వర్కర్స్ సమ్మెలో మాట్లాడుతున్న నిర్మల

సిఐటియూ అనుబందమైన శ్రీ సత్యసాయి వాటర్ సప్లయ్ వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో శనివారం స్థానిక శ్రీ సతస్యసాయి మంచినీటి పథకం పంపౌస్ ముంగిట తమ డిమాండ్ల సాధన కోసం వర్కర్స్ సమ్మె చేపట్టారు. ఈసందర్భంగా సిఐటియూ జిల్లా నాయకురాలు నిర్మల మాట్లాడుతూ శ్రీ సత్యసాయి వాటర్ వర్కర్స్‌కు ప్రాజెక్టు వారు 4 నెలలుగా వేతనాలను అందించకపోవటం దారుణం అన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా శ్రీ సత్యసాయి ప్రాజెక్టు వారు వర్కర్స్‌కు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేస్తూ 2021 జూలై నుండి బోర్డు ఇవ్వాల్సిన బోనస్ లీవ్, ఎన్ క్యాస్‌మెంట్ అందించి, ఐడి కార్డులు, ఇఎస్ఐ ఇవ్వాలని, ఉమ్మడి జిల్లాలోని 572 మంది కార్మికులను శాశ్విత ఉద్యోగులుగా గుర్తించి 4 నెలలు బకాయి వేతనాలను వెంటనే చెలించాలని లేనిపక్షంలో సిఐటియూ వర్కర్స్ పక్షాన పెద్దఎత్తును ఉద్యమిస్తుందని నిర్మల హెచ్చరించారు. శ్రీ సత్యసాయి వాటర్ సప్లయ్ వర్కర్స్ సమ్మె కారణంగా వివధ ప్రాంతాలకు త్రాగునీటి సరఫరా నిలిచిపోవటం గమనార్హం. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ నాయకులు మల్లిఖార్జున, వర్కర్స్ బాలకృష్ణ, ప్రసాద్, జోసఫ్, నాగరాజు, చిన్నఓబయ్య, రంగస్వామి పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



దెబ్బతిన్న టమోటా పంటను పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు

అనంతపురం రూరల్, అక్టోబర్29ప్రభాతవార్త:

ఇటీవల కురుసిన వర్షాలకు అనంత రూరల్ మండలంలోని గ్రామాల్లో పంటలు వేచి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ నాయ కులు జాఫర్, నారాయణస్వామి, మల్లికార్జున, కేశవరెడ్డి, రాజేష్‌గౌడ్, చెన్నప్ప, రామకృష్ణ, నాగరాజు, శ్రీకాంత్, రమేష్‌నరేష్ వ్యవసాయశాఖ అధికారులను కోరారు. శనివారం అనంత రూరల్ మండలం అక్కంపల్లి గ్రామంలో రైతులు వేచిన టమోటా, చీన్నీ పంటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూరల్ మండలంలోని అన్ని గ్రామాల్లో రైతులు వేచిన పంటలు ఆకాల వర్షాల వలన నష్టపోవడం జరిగిందని లక్షలు రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేయడం జరిగిందని కాని పంట చేతికందే సమయంలో పంట దెబ్బతినడంతో రైతులందరు తీవ్రంగా నష్టపోవడం జరిగిందని కావున ఆకాల వర్షాలకు పంటలు నష్టపొయిన రైతులను అన్ని విధాన ఆదుకుని ప్రభుత్వం నుంచి వచ్చే సహాయ సహకారాలు అందించడం కోసం జిల్లా, మండల వ్యవసాయశాఖ అధికారులు కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధను, వెంకట్, నారాయణ, ఎర్రిపోతన్న, అక్కులన్న, అప్పిరెడ్డి, నరసింహులు, రెడ్డప్ప, వెంకటేష్‌నాయక్, మస్తాన్, సయ్యద్‌బాషా, విజయ్, రామాంజినేయులు, రవి, గోపాల్, వేణు, శంకర్, కుల్లాయ్యప్ప, పాల్గొన్నారు.

## నలుగురు టీచర్లకు రీ పోస్టింగ్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త

అనంతపురం సమగ్ర శిక్ష నుంచి ఇటీవల మాతృశాఖకు వచ్చిన నలుగురు స్కూల్ అసిస్టెంట్లకు రి పోర్టింగ్ ఆర్డర్లను డిఇఓ కె.శామ్యూల్ శుక్రవారం సాయంత్రం జారీ చేయడం జరిగింది. అందులో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ నాగేంద్రరెడ్డికి ఉరవకొండ మండల వై.రాంపురం జడ్పిహెచ్ఎస్, ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ రాముకి సికెపల్లి జడ్పిహెచ్ఎస్, గణితం స్కూల్ అసిస్టెంట్ కవితకి బెలుగుప్ప మండలం గంగవరం జడ్పిహెచ్ఎస్ స్కూల్, బయాలజీ స్కూల్ అసిస్టెంట్ బాబునాయక్‌కి గుడిబండ మండలం రాళ్లపల్లి జడ్పిహెచ్ఎస్ రిపోస్టింగ్ ఇవ్వడం జరిగింది. మిగిలిన మరొక బయాలజీ స్కూల్ అసిస్టెంట్ నాగరాజుని నూతిమడుగు జడ్పి హైస్కూల్, పిఎస్‌హెచ్ఎం రమణకు కళ్యాణదుర్గం వడ్డే కాలనీ ప్రైమరీ స్కూల్‌లోనే కొనసాగించారు.

## వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించండి

- పార్థసారథికి అనంతపురం ఉమ్మడి జిల్లాల వడ్డెర్ల సంఘం నాయకుల వినతి



వడ్డెర సంఘం నాయకులతో మాట్లాడుతున్న బికె.పార్థసారథి

అనంతపురం అర్బన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త

అధిక జనాభా కలిగి ఉండి కూడా అన్ని విధాలుగా వెనుకబాటు తరానికి గురవుతున్న వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని అనంతపురం ఉమ్మడి జిల్లా వడ్డెర్ల సంఘం నాయకులు కోరారు. శనివారం తెలుగుదేశం పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధికి వడ్డెరులకు రాజ్యాధికారం కల్పించాలని ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో వెనకబాటు తనాన్ని గుర్తించి రాజ్యాధికారంలో అవకాశం కల్పించే విధంగా తమరు సహకరించాలని వడ్డెర్లు సంఘం నాయకులు విన్నవించారు. డా.అంబేద్కర్ చెప్పిన విధంగా మన భారతదేశంలో వెనుకబడిన కులాలు అభివృద్ధి చెందాలంటే రాజ్యాధికారంతోనే సాధ్యమవుతుంది కాబట్టి స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాలు అవుతున్న వడ్డెరులను గుర్తించిరన పాపన పోలేదన్నారు. కావున వచ్చే 2024 ఎలక్షన్లలో అవకాశం కల్పించే విధంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అనంతపురం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దలవాయి వెంకట నారాయణ, రాష్ట్ర మాజీ చైర్మన్ దేవళ్ల మురళీ, రాష్ట్ర కార్యదర్శి అంజనప్ప, ఉపాధ్యక్షులు సిమెంట్ పోలన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి జరిపిటి కృష్ణమూర్తి, బోర్వెల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దలవాయి మారెప్ప, పుట్టపర్తి సాయి జిల్లా సాధికారికి కమిటీ అధ్యక్షులు రవీంద్ర, రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి నాగేంద్ర, ముఖ్య వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

- జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

అనంతపురం, అక్టోబర్ 29 ప్రభాతవార్త బ్యూరో



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

ఎఐటియుసి 103వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి కార్మిక లోకానికి పిలుపు నిచ్చారు. ఈ మేరకు నగరంలోని జిల్లా కార్యాలయంలో శనివారం ట్రేడ్ యూనియన్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. నగర అధ్యక్షుడు కృష్ణుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కార్మిక వర్గానికిఏకతాటిపైకి తీసుకురావడానికి 1920లో అక్టోబర్ 31న ఎఐటియుసి స్థాపించబడిందని గుర్తు చేశారు. ఆ నాటి నుంచి ఈ నాటి వరకు కార్మిక సంక్షేమం కోసం అనేక పోరాటాలు నిర్వహించి చట్టాల రూపకల్పనకు బీజం వేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సంఘటిత అసంఘటిత కార్మికుల మమేకంతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శిలు శ్రీనివాసులు, రాజు, నాయకులు కృష్ణనాయక్, సురేష్‌బాబు, వెంకటేష్, శ్రీనివాసులు, మురళీ, బాబు, దేవదాస్, దాదు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ మార్కెట్‌లో అగ్ని ప్రమాదం..?

- రూ.5 లక్షల నష్టం వాటిల్లిందంటున్న బాదితుడు చంద్రశేఖర్‌రెడ్డి



సూపర్ మార్కెట్‌లో దగ్ధమైన స్టాక్, షటర్ కింద ఆయిల్ ఉన్నటువంటి దృశ్యం

పామిడి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

జాతీయ రహదారి సమీపంలోని ఓ లాడ్జి కిందనున్న శ్రీ గంగాభవాని సూపర్ మార్కెట్‌లో అగ్ని ప్రమాదం జరిగి నగదుతో పాటు కంప్యూటర్, డీవీఆర్, స్టాక్ దగ్ధమైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. సూపర్ మార్కెట్ వెనుకనున్న షటర్ ద్వార లోనికి ఆయిల్ వేసి న్యూస్‌పేపర్‌తో నిప్పంటించిన ఆనవాళ్ళు కనిసిస్తుండటంతో ఎవరో ఉద్దేశ్యపూర్వకంగానే చేసినట్లు స్థానికులు తెలియజేస్తుండటం గమనార్హం. సూపర్ మార్కెట్ లోపల ర్యాకుల్లో ఉన్నటువంటి స్టాక్ కొంతమేర దగ్దమవ్వటం కందంతా ఆయల్ ఉండగా షటర్ వద్ద న్యూస్‌పేపర్స్ కనిపిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. జరిగిన సంఘటనలో క్యాస్‌కౌంటర్ నందు ఉన్నటువంటి రూ.2.5 లక్షల నగదు, కంప్యూటర్, డీవీఆర్, స్టాక్ దగ్ధమై దాదాపు రూ.5 లక్షల ఆస్థినష్టం వాటిల్లినట్లు బాదితులు చంద్ర శేఖర్‌రెడ్డి వాపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేస్తున్నారు. జరిగిన సంఘటన ప్రమాదమా.. లేక ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా చేశారా.. అన్నది పోలీసుల విచారణలో తేలాల్సివుంది.

## మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

అనంతపురం, అక్టోబర్ 29 ప్రభాతవార్త



నూతన కమిటీ సభ్యులు

ఇంజినీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమిస్కిల్డ్, కనీస వేతనం 26,000 హెల్త్ అలవెన్స్, రిస్క్ అలవెన్స్ అమలు చేయాలని, ఈఎస్ఐ, పిఎఫ్ గ్రాడ్యూటీలో బోనస్ రెగ్యులర్ కార్మికులకు సిపిఎస్ రద్దు ఈ మహా సభ తీర్మాణం చేయడం జరిగింది. డిసెంబర్ 20, 21, 22వ తేదీలలో అనంతపురం నగరంలో నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, మున్సిపల్‌యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగభూషణ తెలియజేశారు. నూతన కమిటీ 31 మందితో ఎన్నుకోవడం జరిగింది. జిల్లా యూనియన్ గౌరవ అధ్యక్షులుగా ఎస్.నాగేంద్రకుమార్, అధ్యక్షులుగా కె.నాగభూషణ, ట్రెజరర్‌గా బత్తల ఆదినారాయణ ఉపాధ్యక్షులుగా లక్ష్మినరసమ్మ, ఎస్.లక్ష్మినారాయణ, విశాలాక్షి, తిమ్మప్ప, సహాయ కార్యదర్శిలు బి.ఎర్రస్వామి, తిరుమలేష్, మహేష్, రాము, కమిటీ సభ్యులు కె.నారాయణ, బి.లక్ష్మిదేవి, రామాంజినేయులు, కృష్ణ, మల్లేష్, శేషేంద్రకుమార్, రాఘవేంద్రప్రసాద్, నాగేంద్ర తదితరులు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు కార్యదర్శిలు, గురు రాజా, వెంకటనారాయణ, ముర్తుజా తదితరులు పాల్గొన్నారు.

## రిప్యాట్రేషన్ అయిన హెచ్ఎంలకు పోస్టింగ్‌లు కేటాయింపు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త

ఉమ్మడి సమగ్రశిక్షలో పనిచేస్తూ మూడేళ్ల ఫారిన్ సర్వీస్ కావడంతో వారం క్రితమే రిప్యాట్రేషన్ అయిన ముగ్గురు హెచ్ఎంలకు శనివారం పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ వెంకట క్రిష్ణారెడ్డి పోస్టింగ్ ఆర్డర్లు జారీ చేశారు. అందులో హెచ్ఎం దివాకర్‌రెడ్డికి గోరంట్ల ఉర్దూ జెడ్పీహెచ్ఎస్, హెచ్ఎం మదన్‌మోహన్‌కి సోమందేపల్లి మండలం మండ్లీ జెడ్పీహెచ్ఎస్‌లో పోస్టింగ్ ఆర్డర్లు ఇవ్వడం జరిగింది. మరొక హెచ్ఎం హెచ్.డా.రామచంద్రకు ఎలాంటి పోస్టింగ్ ఇవ్వలేదు. అందువలన ఆయన 20 రోజులు సెలవుపై వెళ్ళారు.

## రైతులకు పంటనష్ట పరిహారం చెల్లించాలి



పంట పొలాలను పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు

ఆత్మకూరు అక్టోబర్ 29 ప్రభాతవార్త

ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు మండల పరిధిలోని పంపనూరు తాండాకు చెందిన వెంకటానాయక్ నాలుగు ఎకరాలు నష్టపోయిన వేరుశెనగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్‌లో రైతులు సాగుచేసిన వేరుశెనగ పంట అకాల వర్షాలకు తీవ్రంగా నష్టపరిచినదన్నారు. భారీ వర్షాలకు జిల్లాలో కేవలం 980 ఎకరాలలో మాత్రమే నష్టం జరిగిందని, పంట విలువ 16 కోట్ల 80 లక్షలుగా ప్రభుత్వం లెక్క తేల్చి ఒదన్నారు. వాస్తవంగా జిల్లాలో ఎక్కువగానే నష్టం జరిగిన ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం తప్పుడు నివేదిక రూపొందించిందని విమర్శించారు. ఆత్మకూరు మండలంలో 31 వేల హెక్టార్లలో పంటవేయగా కేవలం 2 వేలు హెక్టార్లు మాత్రమే పంట నష్టపోయినట్లు మండల వ్యవసాయ అధికారులు లెక్క తేల్చడం దారుణమన్నారు. పంట నష్టపోయిన రైతులకు వెంటను నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు నారాయణస్వామి, మల్లిఖార్జున, చెన్నప్ప, కేశవరెడ్డి, మండల కార్యదర్శి రామకృష్ణ ,బండారు శివ, రమేష్, రామాంజినేయులు, వెంకటేష్, అప్పిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డిపిఓ ప్రభాకర రావుకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ సుగాలి పద్మావతి

అనంతపురం రూరల్, అక్టోబర్29ప్రభాతవార్త:



డిపిఓకు శుభాకాంక్షలు తెలుపుతున్న సర్పంచ్ సుగాలి పద్మావతి

అనంత జిల్లా పంచాయితీశాఖ ఇన్‌చార్జ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ప్రభాకరరావును రెగ్యులర్ అధికారిగా ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ నియమించడంతో డియల్‌పిఓ అలివేలమ్మ, రుద్రంపేట వైకాపా నాయకుడు ఆదినారాయణ నాయక్‌తో కలసి శనివారం గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి డిపిఓ ఛాంబర్‌లో మర్యాదపుర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

### శుభాకాంక్షలు తెలిపిన పంచాయితీ కార్యదర్శులు



శుభాకాంక్షలు తెలుపుతున్న పంచాయితీ కార్యదర్శులు

అనంత జిల్లా పంచాయితీశాఖ రెగ్యులర్ అధికారిగా ప్రభాకరరావును నియమించడంతో డియల్‌పిఓ అలివేలమ్మలతో కలసి శనివారం పంచాయితీ కార్యదర్శులు అశోక్ బాబు, ముత్యాలరెడ్డి, మహేశ్వరరెడ్డి, సర్దార్ వలి, లక్ష్మినారాయణ డిపిఓ ఛాంబర్‌లో మర్యాదపుర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## పొడరాళ్ళలో పంటకోత ప్రయోగాలు

బుక్కరాయసముద్రం అక్టోబర్ 29 ప్రభాతవార్త



పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న దృశ్యం

బుక్కరాయసముద్రం మండల పరిదిలో శనివారం పొడరాళ్ళ గ్రామంలో సర్వేనంబర్ 68-3 సంఘం నరసిహారెడ్డి పొలంలో వేరుశనగ పంటకోత ప్రయోగాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతితిగా జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి ప్రేంచంద్ పర్యవేక్షణలో పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ఈ సందర్బంగ వారు మాట్లడుతు 5 మీటర్ల పొడవు 5మీటర్ల వెడెల్పు విస్తీర్ణంలో పంటకోత ప్రయోగం నిర్వహించగా ఇందులో 2.720 కిలోగ్రాముల దిగుబడి వచ్చినది ఇందులో ఎకరాకు 3క్వింటాలు, లేదా ఎకరాకు 7 బస్తాలు దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గణాంక అదికారి పోతిరెడ్డి, మండల వ్యవసాయశాఖ అధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి, గ్రామ వ్యవసాయ సలహాయకుడు శ్రీనివాస్, విఆర్ఎ ఎర్రెప్ప, రైతు వెంకటరామిరెడ్డి, శివన్న తదితిరులు పాల్గొన్నారు.

## సహాయానికి ధన్యవాదాలు



టోకన్లను అందజేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో వరదల్లో నీట మునిగిన నిరుపేద కుటుంబాలకు మానవత్వంతో సహాయం అందించేందుకు ముందుకు వచ్చిన కమ్మ సంఘం నాయకులను టిడిపి రాష్ట్ర కార్దయర్శి దేవళ్ల మురళీ అభినందించారు. నగరంలో నాల్గవ రోజు యువజన కాలనీ, రంగస్వామి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించిన కమ్మ సంఘం నాయకులు, నష్టపోయిన కుటుంబాలకు డివిజన్ అధ్యక్షులు వెంకట నారాయణ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేసే కూపన్లను ఇంటింటికీ తిరిగి అందించారు. ఈ కార్యక్రమంలో బాంబే డయింగ్ నాగన్న, సరిపూటి సూర్యనారాయణ, పొప్పూరు సుబ్బయ్య, సివి కొండయ్య, ఆర్‌వి నారాయుడు, గొర్తి వెంకటేష్, సరిపూటి రమణ తదితరులు కమ్మ సంఘం నాయకులతోపాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శి దేవళ్ల మురళీ, మారుతిగౌడ్, వడ్డే మురళీ, సుభాష్ పాల్గొన్నారు.

## పోలీసుల రక్తదానం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో శనివారం పోలీసులు రక్తదానం చేశారు. పోలీసు ఆసుపత్రి ఎదురుగా ప్రత్యేక శిభిరం ఏర్పాటు చేసి రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎ స్పీ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ రక్తదాన శిభిరాన్ని సెబ్ అదనపు ఎస్పీ జె.రామ్మోహనరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన అమర పోలీసుల త్యాగాలు, సేవలు మరువలేనివని గుర్తు చేశారు. అనంతపురం రూరల్ ఎస్సై నబిరసూల్, ఆర్ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డితోపాటు 70 మంది రక్త దానం చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ వారు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో పని చేస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగులకు హైజినిక్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఇ.నాగేంద్రుడు, హనుమంతు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మెడికల్ ఆఫీసర్ శంకర్‌గౌడ్, స్థానిక పోలీసు ఆసుపత్రి వైద్యులు వెంకటేశ్వర ప్రసాద్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, ఆర్ఎస్ఐలు ప్రదీప్‌సింగ్, రమేష్‌నాయక్, పురుషోత్తం, ప్రవీణ్‌కుమార్, బాలాజీనాయక్, పోలీసుసిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

04ATP13_04ATP13.qxd 29-10-2022 PM 10:09 Page 1



# వైఎస్ జగన్ క్రీడా సంబరాలు పోస్టర్లు విడుదల



పోస్టర్లు విడుదల చేస్తున్న ప్రభుత్వ విఫ్ కాపు

**రాయదుర్గంటౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

ఆర్అండ్‌బి అతిథి గృహంలో ప్రభుత్వ విఫ్ కాపు రామచంద్రారెడ్డి సమక్షంలో హౌసింగ్ పిడి. కేశవనాయుడు డిసెంబర్ 21వ తేదీ న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు హౌసింగ్ పీడి తెలిపారు. నియోజకవర్గం క్రీడా పోటీల్లో గెలుపొందిన వారు జిల్లా స్థాయికి అందులో గెలుపొంది వారు జోనల్ పోటీలకు ఎంపిక అవుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రథమ బహుమతి గెలుపొందిన వారికి ఐదు లక్షల రూపాయలు, ద్వితీయ బహుమతి రెండు లక్షల రూపాయలు, తృతీయ బహుమతి లక్ష రూపాయలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో జెడ్పిటిసి సభ్యుడు మహేష్, వైసీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఉపేంద్రరెడ్డి, క్లాస్ 1 కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయరెడ్డి, ఆర్టికాంతారెడ్డి, హౌసింగ్ డిఇ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నత శ్రేయస్సే లక్ష్యంగా ఒప్పందాలు

**- జెఎన్‌టియు విసి రంగజనార్ధన్ - పలు జర్మన్ కళాశాలలతో ఎంఓయు కుదుర్చుకున్న జెఎన్‌టియు**



జర్మన్ కళాశాలలతో ఎంఓయు కుదుర్చుకున్న జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్

**అనంతపురం సిటీ, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

జెఎన్‌టియు విద్యార్థుల ఉన్నత సంక్షేమమే లక్ష్యంగా పలు జర్మన్ యూనివర్సిటీలతో అవగాహన ఒప్పందాలు చేసుకున్నట్లు జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్ పేర్కొన్నారు. ఈ నెల 19 నుంచి 24వ తేది వరకు జర్మని దేశంలోని వివిధ యూనివర్సిటీలను సందర్శించి ఉన్నత విద్యా మండలి బృందంతో జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్, రెక్టార్ విజయ్‌కుమార్‌లు పర్యటించారు. ఈ సందర్భంగా శనివారం జర్మని పర్యటన విశేషాలను విసి రంగ జనార్ధన్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్మనీ పర్యటనలో గ్రీన్ టెక్నాలజీపైన అవగాహన ఒప్పందాన్ని చేసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఫ్యూయల్ సెల్ పై అవగాహన కుదుర్చుకున్నామని ఇందులో భాగంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రీన్ టెక్నాలజీని మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంజినీరింగ్ విద్యలో 25 శాతం ఇండస్ట్రీ ఓరియెంటెడ్, 15 శాతం సీయరీ ఓరియెంటెడ్ ఉటుందని, రీసెర్చ్‌లో ఏదో ఒక ప్రాడక్ట్‌ను విడుదల చేసే విధంగా రీసెర్చ్ కొనసాగుతుందని ఈ అంశంపై ఆర్‌డబ్ల్యూటిహెచ్ రిథ్ ఆశ్వన్ యూనివర్సిటీ ప్రతినిధులతో చర్చించడం జరిగిందన్నారు. అదే విధంగా పలు అంశాలపై, పలు యూనివర్సిటీలతో అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు ఆయన వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా దేశాల ప్రతినిధులు పాల్గొన్నట్లు ఆయన వివరించారు.

# సీఎం జగన్ పాలన సంక్షేమ విప్లవానికి నాంది

**- అన్ని వ్యవస్థల బలోపేతం లక్ష్యంగా పరిపాలన -అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**



లబ్దిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వ్యవస్థలను బలోపేతం చేయడమే లక్ష్యంగా విప్లవాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 17, 16 డివిజన్ల పరిధిలో స్థానిక కార్పోరేటర్ నాగవినుత, డివిజన్ కన్వీనర్ సుఖేష్‌లతో కలిసి శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్ల పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన అంచనాలను తయారు చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడేళ్లపాలనలోనే విద్య, వైద్యం, వ్యవసాయ రంగం వంటి అన్ని కీలక విభాగాలను బలోపేతం చేసేలా విప్లవాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. అందులో భాగంగానే విద్య వ్యవస్థ బలోపేతం కోసం నాడునేడు పథకానికి శ్రీకారంచుట్టి కార్పోరేట్‌కు ధృటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నారన్నారు. అదే విధంగా ఆరోగ్య రంగం అభివృద్ధిపై ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునీకరించడంతోపాటు అనేక రోగాలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చి పేదలకు కార్పోరేట్ వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. అదే విధంగా వ్యవసాయ రంగాన్ని కూడా రైతు భరోసా కేంద్రాలను గ్రామాల్లో ఏర్పాటు చేసి ఆధునిక వ్యవసాయాన్ని రైతుల ముంగిటకు చేరువ చేశారన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేశానని చెప్పుకునే చంద్రబాబునాయుడు ఆయా వ్యవస్థలను ఎందుకు బలోపేతం చేయలేక పోయారని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రిజగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతుండటం వల్లే నేడు ఏ గడప వద్దకు వెళ్లినా ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజా మద్దతుతో 2024లో మరోమారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపడుతారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మైనార్టీ నాయీ బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీనివాసులు, వైసీపీ సీనియర్ అనంత చంద్రారెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, నాయకులు అమర్, నాగార్జునరెడ్డి, కార్పోరేటర్లు సైఫుల్లాబేగ్, సంపంగి రామాంజినేయులు, నాయకులు గుజిరి వెంకటేష్, నాగార్జునరెడ్డి, రాజశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ ఐకమత్యంగా పని చేయాలి

**- మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు**



విలేకర్లతో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

శనివారం ఉదయం రాయదుర్గం సీతా రామాంజినేయ కళ్యాణ మండపంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి టిడిపి పొల్యూట్ బ్యూరో కాలవ శ్రీనివాసులు మాట్లాడారు. జగన్ విధ్వంస, వినాశక చర్యలతో అన్ని వర్గాల ప్రజలు విసుగెత్తి ఉన్నారన్నారు. వైసీపీ దుష్ట పాలనపై రాజీలేని పోరు సాగిస్తూనే ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వ అవసరాన్ని ప్రజలకు తెలియజేప్పాలన్నారు. మేథావులు, విద్యావంతులు జగన్ పాలనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి విజయం అత్యంత కీలమన్నారు. రాష్ట్రాభివృద్ధిని ఆకాంక్షించే పట్ట భద్రులు టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్ధి గెలుపుకు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాల కల్పన జరుగుతుందని ఎన్నో ఆశలతో జగన్‌మోహన్‌రెడ్డికి ఓట్లేసి గెలిపించిన నిరుద్యోగులు ప్రస్తుతం నిరుత్సాహంగా ఉన్నారన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్‌ను అమలు చేస్తానని పాదయాత్రలో హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి ,గెలిచాక ఉపాధ్యాయులను దారుణంగా మోసం చేశాడన్నారు. ఇచ్చిన హామీని నెరవేర్చాలని నరసనలు చేస్తున్న టీచర్లపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాడన్నారు. జగన్‌రెడ్డిని నైతికంగా ఓడించడంలో టీడీపీ ఎమ్మెల్సీ గెలుపు ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. గతంలో బిటెక్ రవి చేతులో ఎమ్మెల్సీ అభ్యర్థిగా జగన్‌మోహన్‌రెడ్డి చిన్నాన్న వివేకానందరెడ్డి ఓటమి చెందడం ఒక సంచలనం రేకెత్తించిందన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రసారాలతో రాజకీయం చేసిందని ఆరోపించారు. బులుగు సోషల్ మీడియా బ్యాచ్ అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టడానికి ఐటిడిపి సిద్ధంగా ఉండాలని ఆర్డిఎస్ వేదిక ద్వారా కాలవ పిలుపు నిచ్చారు. రాయదుర్గం 80 గ్రామాల్లో శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కింద రెండు నెలల నుండి త్రాగునీరు సక్రమంగా రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురివుతున్నారన్నారు. మూడేళ్లలో చేసిన అభివృద్ధి ఏంటని ప్రజలు, మహిళలు స్థానిక ఎమ్మెల్యేను నిలదీస్తున్నారన్నారు. పోలీసు రక్షణ లేకుండా అతను ప్రజల్లో తిరిగే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి సాధికారిత కన్వీనర్ పూల నాగరాజు, పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు హనుమంతరెడ్డి, లాలేప్ప, కురుబ హనుమంతు, గిరిమల్లప్ప, బలరామిరెడ్డి, కౌన్సిలర్లు కురుబ ప్రశాంతి, బుళ్లారి జ్యోతి క్లస్టర్లు కాదలూరు మోహన్‌రెడ్డి, కేశవరెడ్డి, ధనుంజయ, ఆనంద్‌రాజు, పోరాళ్ల పురుషోత్తం, ఇనాయత్ బాషా, గొల్ల నాగరాజు వాల్మఇక సిద్దప్ప, కాలవ సన్నన్న, మాజీ మునిసిఫల్ వైస్ చైర్మన్లు గాజుల వెంకటేసులు, కడ్డిపూడి మహబూబ్‌బాషా, మాజీ కౌన్సిలర్లు సంపత్‌కుమాఇ, బండి భారతి, టంకశాల హనుమంతు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చంద్రహాస్, వైస్ చైర్మన్ బంగి శంకర్, జిల్లా రై ఉపాధ్యక్షుడు కాటా వెంకటేసులు, ఎంపిటిసి గంగాధర్, మొండి మల్లికార్జున, మాజీ జెడ్పిటిసిలు విజయ్‌కుమార్, శ్రీరాములు, సర్పంచులు వన్నూరస్వామి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు సాంబశివారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపి తలారి రంగయ్య



పూల బొకేను అందిస్తున్న ఎంపి తలారి రంగయ్య

**శింగనమల, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ (విద్య) సలహాదారంగా క్యాబినెట్ హోదాలో నియమితులైన ఆలూరు సాంబశివారెడ్డిని శనివారం ఆయన నివాసంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు డా.తలారి రంగయ్యలు కలిసి శాలువా కప్పి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నారాయణరెడ్డి, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో కొండంత అండ సిఎం రిలీఫ్ ఫండ్

**- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి**



లబ్దిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు

**శింగనమల, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

ఆదప కాలంలో కొండంత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేనున్నానని ఆదుకోవడం ముఖ్యమంత్రి జగనన్న మంచి మనస్సుకు నిదర్శనమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 32 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే జొన్నల గడ్డ పద్మావతి, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సలహాదారులు (విద్య) చేతులు మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో, ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆరోగ్య పరంగా ప్రాణాల మీదికి వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావాల్సిన డబ్బులు లేకపోవడం, వారి స్తోమతకు మించి ఖర్చు చేయాల్సి రావడం, ఎమ్మెల్యేకు విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీప్ ఫండ్‌కు దరఖాస్తు చేయించారు. అలా ఆపదేవారి ఆపరేషన్ ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 32 మంది బాధిత కుటుంబ సభ్యులకు 24.87 లక్షలను చెక్కుల రూపంలో వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాదాస్పద భూమిని పరిశీలించిన సబ్ కలెక్టర్

**-ప్రభుత్వ భూమి.. ఎవరికీ పట్టాలు ఇవ్వలేదు**

**-సబ్ కలెక్టర్ కార్తిక్**



ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్



భూమి వివరాలను వివరిస్తున్న సర్వేయర్

**పెనుకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

పెనుకొండ పట్టణ పరిధిలోని మడకశిర రోడ్డులో ఉన్న ప్రభుత్వ భూమిని పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తిక్ శనివారం పరిశీలించారు. లే అవుట్‌కు సంబంధించిన రికార్డులను సర్వేర్ కోదండపాణి సబ్ కలెక్టర్‌కు చూపించారు. అనంతరం ఆయన వలేకర్లతో మాట్లాడుతూ.. పట్టణ పరిధిలోని సర్వే నెంబర్ 668 గతంలో పేదలకు పట్టాలు ఇచ్చారన్నారు. ఈ లే ఔట్‌లో ఖాళీగా ఉన్న భూమిని కొందరు ఆక్రమించుకునేందుకు భూమి చదును పనులు చేపట్టారన్నారు. ఈ భూమిపై ఎవరికీ ఎలాంటి హక్కులు లేవని, ఇది ప్రభుత్వ భూమి అని ఆయన వివరించారు. ఈ భూమిపైకిఎవరిని రానీయకుండా చర్యలు చేపట్టాలని, తక్షణం భూమిని స్వాధీనం పరుచుకోవాలని తహశీల్దారు స్వర్ణలతను సబ్‌కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ నగర పంచాయితీ కమిషనర్ వంశీ కృష్ణ, భార్గవ్ ఆర్ఐ పురుషోత్తం తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ సడక్ యోజన పంచాయతీరాజ్ సిబ్బందితో ఎంపి సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి తలారి రంగయ్య

**అనంతపురం, అక్టోబర్ 29 ప్రభాతవార్త బ్యూరో**

ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం (పి ఎంజిఎస్ ఐ)పై జిల్లా పంచాయితీ రాజ్‌సెతో సమీక్ష నిర్వహించిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు డా.తలారి రంగయ్య, నవంబర్ 09వ తేదిన పార్లమెంట్‌లో ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం (పిఎంజిఎస్ఐ) పైన గ్రామీణాభివృద్ధి, పంచాయిత్ రాజ్ శాఖ పార్లమెంటర్ స్టాండింగ్ కమిటీ సమావేశం ఉన్నందున జిల్లాలో, రాష్ట్రంలో పిఎంజిఎస్‌వై పథకం అమలు అవుతున్న తీరు తెన్నులు, దానిని మెరుగు పరచాలి అంటే ఏమి చేయాలి అనే దానిపై అనంతపురం జిల్లా పంచాయితీ రాజ్ సె భాగ్యరాజ్‌తో అనంతపురం పార్లమెంట్ సభ్యులు డా.తలారి రంగయ్య సమీక్ష నిర్వహించారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలి

**- ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**



ఉప్పలపాడు గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే

**ముదిగుబ్బ, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

ప్రతి ఇంటికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చూడాలని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉప్పలపాడు, సిద్దన్నగారిపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ అందరికి అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు వున్నాయా అని గ్రామంలోని ప్రజలను అడుగుతూ ఏవైనా సమస్యలు వుంటే అక్కడికక్కడే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందించే పథకాలతో దాదాపు 95 శాతం ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చామని మరో 30 ఏళ్ల పాటు జగన్‌ను సిఎం చేయడానికి మిమ్ములను ఆశీర్వదించమని కోరుతున్నామన్నారు. అంతేకాకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాలను సచివాలయం వ్యవస్థ ద్వారా అందించాలని ఆయన ఆదేశించారు. అంతేకాకుండా ఈ నాలుగు సంవత్సరాల్లో ప్రభుత్వం చేపట్టిన రోడ్ల నిర్మాణాలు గానీ, తాగునీటి సమస్య, తదితర అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆదినారాయణయాదవ్, మాజీ మండల కన్వీనర్ ఇందుకూరు నారాయణరెడ్డి, జెడ్‌పిటిసి తిరుమలసేవియానాయక్, ఉప్పలపాడు ఎంపిటిసి లక్ష్మినారాయణరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేచే తాగునీటిసమస్య పరిష్కారం



తాగునీటి కుళాయిని ప్రారంభించిన ఎమ్మెల్యే కాపు

**డి.హిరేహాళ్ అక్టోబరు 29 ప్రభాతవార్త**

మండలంలోని లింగమనహళ్ళి గ్రామ ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటు ఇబ్బంది పడేవారు. ఆ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను వైకాపా మండల కన్వీర్ వన్నూరుస్వామి ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించి గ్రామంలో బోరు వేయించి సమస్యను పరిష్కరించారు. అవసరాలకు నీటి నిలువు కోసం నీటితొట్టి కట్టించి నీటిని అందులో నిలువ ఉంచుకునేలా ఎమ్మెల్యే చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కాపు మండల వైకాపా నాయకులతో కలసి గ్రామానికి వెళ్ళి తాగునీటి పథకంకు పూజలుచేసి నీటి సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీరు డబ్బు కంటే విలువైనవని వృథా చేకుండ నీటిని పొదుపు చేసుకుంటూ బావితరాలకు నీటివిలువ తెలుపాలని గ్రామస్థులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వైకాపా నాయకులు మండల కన్వీనర్ వన్నూరు స్వామి, ఎస్టీసెల్ కార్యదర్శి బోజరాజునాయక్, నాయకులు ఆంజనేయులు, మలెప్ప, శ్రీనివాసులురెడ్డి, సింగాడి జగదీష్, రాళ్ళ తిమ్మారెడ్డి, సురేష్, తొండ వెంకటేశులు, సింగాడి మంజునాథ్, ఖాశీంపీర, ఇమ్రాన్‌ఖాన్, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రక్త దానంతో ప్రాణదానం...ఎమ్మెల్యే



రక్తదానం చేస్తున్న వైకాపా నాయకులు



రక్తదానం చేసిన వారికి ప్రశంశా పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే కాపు

**డి.హిరేహాళ్ అక్టోబరు 29 ప్రభాతవార్త**

రక్త దానంతో ఎంతో మందికి ప్రాణదానం చేసిన వారమవుతామని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకుని శనివారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ఆవరణలో ఎస్.ఐ.రామకృష్ణారెడ్డి, పోలీసులు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, అంబేద్కర్ రక్తదాన సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంకు కాపు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 101 మంది స్వచ్ఛందంగా రక్త దానంచేసి ఎంతో మందికి క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణ దానం చేసిన వారవుతారని రక్త దానం చేసిన వ్యక్తులను ఎమ్మెల్యే కాపు అభినందించి ప్రశంశా పత్రాలు అందించిరు. ఈ రక్తదాన శిబిరంలో వైకాపా నాయకుడు రాళ్ళ తిమ్మారెడ్డి, రాయదుర్గం నియోజకవర్గం యాదవ సఘం అధ్యక్షులు సురేష్‌యాదవ్ తదితరులు రక్తదానంచేసి మానవత్వం చాటుకున్నాందుకు ఎంతో సంతోషిస్తున్నాని ఎమ్మెల్యే రక్త దానం చేసిన వైకాపా నాయకులను కొనియాడారు. అనంతరం రక్త దానం చేసిన సభ్యులకు ఎమ్మెల్యే కాపు, ఎస్.ఐ. పళ్ళు, బత్తాయి రసం అందించారు. ఇందులో డి.హిరేహాళ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శ్రవణ్‌కుమార్, వారిసిబ్బంది, అంబేద్కర్ రక్తదాన సభ్యులు మురళికృష్ణ, నజీర్‌బాష, ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ సభ్యులు శీనా, రఘువీర్, సి.శీనివాసులు, సునీత, రామకృష్ణ, రమాదేవి, అనిల్, వైకాపా మండల కన్వీనర్ వన్నూరు స్వామి, రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి బోజరాజునాయక్, స్కూల్ కమిటీ అధ్యక్షులు తొండ వెంకటేశులు, సర్పంచులు శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, వైకాపా నాయకులు సంగాడి జగదీష్, రహంతుల్ల, సింగాడి మంజునాథ్, ఖాశీంపీర, అమరాన్ పాల్గొన్నారు.

# దిక్కులు చూస్తున్న అంగన్‌వాడీ భవనం



మూడేళ్లుగా ముందుకు సాగని భవన నిర్మాణ పనులు

**యాడికి, ప్రభాతవార్త:**

అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడంతో చిన్నారులు, సిబ్బంది పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని 2018లో అప్పటి ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో భవన నిర్మాణాలు చేపట్టారు. ఒక్కొక్క భవనానికి రూ. 7 లక్షలు చొప్పున నిధులు కేటాయించారు. రాయలచెరువులో నం.4 కేంద్రానికి గానూ దాత సీవీ రమణారెడ్డి రూ. 20 లక్షల విలువైన 4 సెంట్ల స్థలాన్ని విరాళంగా అందజేశారు. సదరు స్థలంలో 4 ఏళ్ల కిందట చేపట్టిన భవన నిర్మాణం పూర్తి స్థాయి నిర్మాణానికి నోచుకోక దిక్కులు చూస్తోంది. తనకు నిదులు రావడం లేదని గుత్తేదారు, పూర్తి చేస్తే ఇస్తామని అధికారులు ఒకరి మీద ఒకరు నెపం నెట్టుకొంటుండటంతో నిర్మాణం పూర్తి కావడం లేదు. నిర్మాణ నిర్వహణ బాధ్యతలు చూసే పంచాయతీ రాజ్ శాఖ అధికారులు దీనిపై దృష్టి సారించి త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని దాత స్వయంగా కోరినా నేటికీ సంబంధిత అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. దీనిపై పంచాయతీ రాజ్ శాఖ డీఈ రజనీకాంత్‌రెడ్డి స్పందిస్తూ మారిన నిబంధనలకు అనుకూలంగా అంచనాలు తయారుచేసి భవన నిర్మాణం పూర్తయ్యేలా చూస్తామని తెలిపారు.